

2వ పేజీలో...

తొక్కిసలాట ఘటనపై

## రాష్ట్రపతి, ప్రధాని

# దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు ముర్ము, మోడీల సంతాపం

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : బుధవారం తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో చాలా మంది మరణించారని తెలిసి బాధపడ్డాను. మృతుల కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.



క్షతగాత్రులకు

## సీఎం చంద్రబాబు

# పరామర్శ

2వ పేజీలో...

- ఘటన ఎలా జరిగిందో భక్తుల నుంచి ఆరా
- వైద్య సేవలపై అధికారులకు సూచన
- టోకెన్ల జారీ ప్రక్రియలో మార్పు చేస్తామని సూచన
- భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడి
- క్షతగాత్రులకు వైకుంఠద్వార దర్శనం చేయిస్తామని హామీ

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: తిరుపతి తొక్కిస లాటలో తాము తీవ్రంగా గాయప డ్డామని.. ఈ నేపథ్యంలో తనకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించా లంటూ సీఎం చంద్రబాబును క్షతగాత్రులు కోరారు. వారి కోరికపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిం చారు. తిరుపతిలో చోటు చేసుకొన్న తొక్కిసలాటలో గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రలను సీఎం చంద్రబాబు గురువారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే తోపులాట ఎలా జరిగిందో.. భక్తులను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలంటూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భక్తులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.



2వ పేజీలో...

కార్చిచ్చుతో

# కకావికలం

### లాస్‌ఏంజెల్స్‌ను చుట్టుముట్టిన దావానలం
### వీధుల్లోకి హాలివుడ్ తారలు
### రక్షిత ప్రాంతాలకు 30 వేల మంది తరలింపు

లాస్‌ఏంజెల్స్ : అమెరికాలో హాలివుడ్ దిగ్గజ సినీ నటులు, సంపన్నులు అధికంగా నివసించే లాస్‌ఏంజెల్స్ ఈశాన్య ప్రాంతాన్ని దావానలం చుట్టుముట్టింది. దాదాపు 3 వేల ఎకరాలు మంటలకు ఆహుతయ్యాయి. ఇప్పటికే 30 వేల మందికి పైగా ప్రజలను తరలించారు. ఉధృతంగా గాలులు వీస్తుండడంతో మంటలు చాలా వేగంగా వ్యాపిస్తున్నాయి. అధికార యంత్రాంగం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. నగరంలో తీరం పొడవునా గల అత్యంత సంపన్నమైన పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతానికి కూడా మంటలు పాకాయి. ఫలితంగా టామ్ హాంక్స్, మార్క్ హామిల్, హైదీ మాంటెగ్ వంటి పలువురు హాలివుడ్ ప్రఖ్యాత నటులు, రియాల్టీ షో ప్రముఖులు ఇళ్లను వీడాల్సి వచ్చింది.



అమల్లోకి వచ్చిన భూభారతి

# చట్టం

- బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
- సత్వరం చట్టం అమలుకు చర్యలు తీసుకుంటాం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : 'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.



2వ పేజీలో...

ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే

# పోటీ చేస్తున్నా

ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన

# ప్రధాని మోడీ

భువనేశ్వర్, జనవరి 9 : విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్‌సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హొటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.



తొక్కిసలాట ఘటనపై

# మంత్రుల విచారం

- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శలు
- మృతుల కుటుంబాలకు 25 లక్షల చొప్పన పరిహారం



2వ పేజీలో...

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైకుంఠ ఏకాదశికి ముందు ఇలాంటి ఘటన దురదృష్టకరమని మంత్రులు అన్నారు. తిరుపతి తొక్కిసలాటలో మృతిచెందిన వారికి ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని మంత్రి వెల్లడించారు. తిరుపతి ఘటనలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులను రుయా ఆస్పత్రి వద్ద రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పార్థసారథి, ఆనం రామనాయణ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రులు పరామర్శించారు. ఆపై మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. బాధితులకు ప్రభుత్వం అండంగా ఉంటుందని



అలాగే గతానికి.. ఇప్పటికి ఉన్న తేడా ఏమిటని ఈ సందర్భంగా భక్తులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఎలా చేస్తే బాగుండేదని కూడా ఆరా తీసారు. దీంతో ప్రస్తుత విధానం తప్పని, కొండపైన క్యైలన్లలో ఉంటేనే మేలని పలువురు సూచించారు. అదే విధంగా ఈ ఘటన గల కారణాలపై భక్తుల నుంచి ఆయన మరింత సమాచారాన్ని సేకరించారు. తిరుపతిలో తాము ఉన్న ప్రదేశంలో కనీసం లైట్లు కూడా లేవని ఈ సందర్భంగా సీఎం దృష్టికి భక్తులు తీసుకు వెళ్లారు. గేట్ తీయ్యడంతో ఒక్క సారిగా భక్తులు లోపలికి చొచ్చుకు రావడంతోనే తోపులాట జరిగిందంటూ సీఎంకు భక్తులు వివరించారు. శ్రీవారి దర్శనానికి ఎలాంటి సిస్టం పెడితే బాగుంటుంది అనే విషయాలను భక్తులను ఆయన అడిగి.. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. అయితే.. తమకు స్వామి వారి దర్శనం కల్పించాలని ఈ సందర్భంగా పలువురు భక్తులు.. సీఎం చంద్రబాబుని కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భక్తులందరికీ వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. తిరుమలలో శ్రీవారి దర్శనానికి.. భక్తులందరికి ఆమోద్య యోగ్యంగా వుండే విధానాన్ని ప్రవేశ పెడతామని భక్తులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. జనవరి 10వ తేదీన ముక్కోటి ఏక దశి. ఈ సందర్భంగా తిరుపతిలోని శ్రీవారి ఆలయంతోపాటు దేశంలోని అన్ని వైష్ణవ ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ క్రమంలో తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం తిరుపతిలో టోకెన్లు జారీ చేసేందుకు టీటీడీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ టోకెన్లు తీసుకొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుపతి చేరుకున్నారు. ఆ క్రమంలో బుధవారం తిరుపతిలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా.. 40 మందికిపైగా గాయపడ్డారు. దీంతో క్షతగాత్రులు తిరుపతిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని సీఎం చంద్రబాబు పరామర్శించారు.

లాస్‌ఏంజెల్స్‌లోని పసిఫిక్ పాలిసాడ్స్ ప్రాంతంలో సంపన్నులు, సెలబ్రిటీలు ఎక్కువగా వున్నారు. కొండ ప్రాంతాల్లో రోడ్లకు ఇరు వైపులా కూడా మంటలు చెలరేగుతుండడంతో ఆ రోడ్లపై ప్రయాణం కూడా చాలా కష్టంగా మారింది. వీధుల్లో దట్టంగా పొగ కమ్మేయడంతో ఎదు రుగా ఏం వస్తున్నాయో కూడా తెలియని ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ప్రజలు ఒక్కసారిగా వీధుల్లోకి రావడం వల్ల ట్రాఫిక్ జామ్ కావడంతో చాలామంది తమ కార్లను అక్కడే వదిలిపెట్టి కాలి నడకన సాగడం కూడా కనిపిస్తోంది.

అంతటా కార్చిచ్చు కమ్మేస్తుండడంతో బుధవారం ఉదయం జరగాల్సిన ఫిల్మ్ ప్రీమియర్లు సహా అనేక కార్యక్రమాలు రద్దయ్యాయి. ఈ పరిస్థితులు కొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశం వుందని అంచనా వేస్తున్నారు. మంగళవారం ఉదయం నుండి 28వేలకు పైగా ఇళ్ళకు విద్యుత్ లేదు. వేలాది ఇళ్ళు అగ్నికి ఆహుతయ్యాయని కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ పేర్కొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా కార్చిచ్చు తలెత్తే ప్రమాదముందని అగ్నిమాపక శాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. ఇప్పటివరకు 13వేలకు పైగా ఇళ్ళు, భవనాలకు కార్చిచ్చు ముప్పు పొంచి వుందని చెప్పారు. మంటలను ఆర్పేందుకు విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. అధ్యక్షుడు బైడెన్ ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

# పక్క దారి పడుతున్న కందిపప్పు



**నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 09,:** పేదలకు అందాల్సిన కందిపప్పు పక్కదారి పడుతోంది. చాలా ప్రాంతాల్లో కందిపప్పు సరఫరా తక్కువ అవుతోంది. దీంతో డీలర్లు కొంతమందికే ఇచ్చి.. మిగతా పప్పును వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 40 శాతం వరకు లబ్ధిదారులకు కందిపప్పు అందడం లేదని తెలుస్తోంది.సంక్రాంతి పండగ వేళ పేదలు కందిపప్పు కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కార్డుదారులకు ఇచ్చే సరఫరాలో కోత విధిస్తున్నారు. డిసెంబర్ నెలలో కూడా అరకొరగా పంపిణీ చేశారు. ఈ నెలలో అయినా అందరికీ ఇస్తారని అనుకున్నారు. కానీ పూర్తి స్థాయిలో కిందిపప్పు రాలేదు. కార్డుదారులకు ప్రతినెలా బియ్యంతో పాటు అరకిలో పంచదార, కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. కానీ.. రేషన్ షాపుల ద్వారా అవి సక్రమంగా అందడం లేదు.బియ్యం, పంచదార అందరికీ ఇస్తున్నా.. 50 నుంచి 60 శాతం మందికి మాత్రమే కంది పప్పు అందిస్తున్నారు. దీంతో 40 శాతానికిపై లబ్ధిదారులకు కందిపప్పు దక్కడం లేదు. రేషన్ దుకాణాలు ద్వారా రాయితీపోనూ రూ.67కే కందిపప్పు వస్తుంది. దీంతో పేదలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో.. కందిపప్పు ఇవ్వకపోతే ఎలా అని పేదలు ప్రశ్నిస్తున్నారు.రేషన్ షాపుల నిర్వాహకులు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు ఇవ్వాలి. కానీ చాల చోట్ల బియ్యం, చెక్కర మాత్రమే అందిస్తున్నారు. కొంత మందికి మాత్రమే కందిపప్పు అందించి.. ఇక పప్పు అయిపోయిందని చెబుతున్నారు. అలా నొక్కేసిన పప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయిపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా అనేక రకాల అవసరమైన సరుకులు అందజేస్తున్నారు. తెల్ల బియ్యం, గోధుమలు, ప్రోటీన్లు అధికంగా ఉండే కందిపప్పు, పంచదార, వంట నూనెను కూడా అందిస్తున్నారు. అప్పుడప్పుడు అవసరాలను బట్టి ఉప్పు, మిరపకాయలను పంపిణీ చేస్తున్నారు.అయితే.. కొన్ని చోట్ల కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని స్పష్టం చేస్తున్నారు. షాపుల్లో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

**మొదటిపేజీ తరువాయి...**

డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు



చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా

**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరఫున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

# రైతుల పొలాలకు దారి లేకుండా సింగరేణి సంస్థ ఫెన్సింగ్

**-ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన రైతులు ప్రజా సంఘాల నాయకులు**



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: మంథని మండలంలోని బిట్టుపల్లి శివారులో 372సర్వే నంబర్ లోని దాదాపు 250 ఎకరాలు 47 సర్వే నంబర్ లోని 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సింగరేణి సంస్థ తీసుకొని రచ్చపల్లి, అద్యాల, సిద్ధపల్లి, అక్కేపల్లి,గ్రామాలు సింగరేణిలో పోగా భూ నిర్వాసితుల కింద బిట్టుపల్లి శివారులోని భూములను కొనుగోలు చేసి గ్రామాలకు ఇండ్ల ప్లాట్లు ఇచ్చినారు. మిగతా ఖాళీ స్థలంలో సింగరేణి సంస్థ చెట్లను నాటి బార్డర్ వేసి సిమెంటు పోల్లతో పెన్సింగ్ వేస్తున్నారు. క్రింది పొలాలకు వెళ్లడానికి దారి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగరేణి అధికారులను అడగగా మేము కొనుగోలు చేసిన భూముల్లో చుట్టూ ఫెన్సింగ్ వేసుకుంటున్నామని మీ భూముల దారితో మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్తున్నారని రైతులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఆర్డీవోకు రైతులు ప్రజాసంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు రైతుల భూముల ఇచ్చి రైతులకు దారి లేదు అనడం విడ్డూరమని సింగరేణి సంస్థ ఆలోచించి రైతులకు దారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి అధికారులు రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకొని దారి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, రైతులు ముత్తినేని పోచయ్య, మాధవరావు సతీష్, పసునూటి కనుకయ్య, రాయినేని శివరాంజన్,ఆకుల శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై "లక్ష డప్పులతో ఆఖరి పోరు"



మాదాపూర్, యదార్థవాది, జనవరి 9: నువ్వు డాక్టరువైనా, టీచరువైనా, పనోడివైనా, ప్రొఫెసరువైనా, అటెండరువైనా, ఐఏఎస్ అధికారివైనా, ఎమ్మెల్యేవైనా, మంత్రివైనా మాదిగోడివైతే చాలు. మాదిగల వెయ్యేళ్ళ భవిష్యత్ కోసం ఫిబ్రవరి 7 న డప్పు సంకన వేసుకొని హైదరాబాద్ చేరుకోవాల్సిందే. మాదిగల లక్ష డప్పుల చారిత్రాత్మక యుద్ధంలో పాల్గొనాల్సిందే MRPS అధినేత మంద కృష్ణమాదిగ.

# తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**మొదటిపేజీ తరువాయి...**

గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని రాష్ట్రపతి ముర్ము ఎక్స్ పై ఒక పోస్ట్‌లో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సంతాపం తెలిపారు. ఈ మేరకు ఎక్స్ పై ఒక పోస్ట్‌లో ప్రధానమంత్రి కార్యాలయం ఇలా పేర్కొంది. 'ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన తొక్కిసలాట బాధాకరం. తమ సన్నిహితులను మరియు ప్రియమైన వారిని కోల్పోయిన వారి పట్ల నా సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. బాధితులకు ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది.' అని పేర్కొన్నారు. తిరుమల కొండలపై వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్ల కోసం బుధవారం రాత్రి వందలాది మంది భక్తులు పోటీ పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించగా, డజన్ల కొద్దీ మంది గాయపడ్డారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

## ముగ్గురు నక్సల్స్ హతం

ఛత్తీస్‌గఢ్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

# తొక్కిసలాట ఘటనపై మంత్రుల విచారం

**మొదటిపేజీ తరువాయి...**



ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ తిరుపతి ఘటనలో కుట్ర కోణం ఉందా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నామని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం సొంతూర్లకు పంపుతామని, అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్సకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. కాగా.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన టోకెన్ కేంద్రాల వద్ద తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. తొక్కిసలాటలో ఊపిరాడక అనేక మంది అల్లాడిపోయారు. ఈ ఘటనలో ఆరుగురు మృత్యువాత పడగా.. చాలా మంది గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం రుయా, స్విమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అవడంతో.. వారి వారి స్వగ్రామాలకు ప్రత్యేక అంబులెన్స్‌లో పోలీసులు తరలించారు. అలాగే తొక్కిసలాటపై తిరుపతి పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. బైరాగిపట్టడి రామానాయుడు స్కూల్ దగ్గర జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కోరారు.

తొక్కిసలాట ఘటలను చూశాం. ఇవన్నీ గుణపాఠాలు. ఇలాంటివి చూసినప్పుడు ఎలా ఉండకూడదో నేర్చుకోవాలి. తిరుమల లాంటి ప్రదేశాల్లో మరీ అవసరం. కానీ అలా జరగడం లేదు. సాధారణ రోజుల్లో తొక్కిసలాటలే..పర్వదినాల్లో కూడా అలాగే జరిగితే ఎలా అన్నది ఆలోచన చేయాలి. అయితే వైకుంఠ ద్వార దర్శనం కోసం ముందే టిక్కెట్లు అమ్మడం లేదా, టోకెటన్లు ఇవ్వడం అన్న దౌర్భాగ్యం ఏమిటో అర్థం కాదు. ఇంతగా ప్రచారం చేసి భక్తులను రప్పించి, సరిగా ఏర్పాట్లు చేయకుండా తొక్కిసలాటకు కారణమైన టిటిడి అధికారుల నిర్లక్ష్యం ఏ మాత్రం క్షంతవ్యం కాదు. పోలీసుల ప్రేక్షక పాత్ర ఇక్కడ స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు కూడా అదే కనిపించింది. టిటిడి ఛైర్మన్, ఇవో, అదనపు ఇవో ఇలా అనేకమంది నెలరోజుల ముందునుంచే అనేక రకాలుగా సమీక్షలు చేశారు. అట్టహాసం ప్రకటించారు. కానీ జరగాల్సిన నష్టం జరిగింది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం దారుణమైన ఘటనగానే భావించాలి. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిపట్టెడ వద్ద ఈ దారుణం జరిగింది. దైవదర్శనం కోసం వచ్చే భక్తులు రెండు రోజులముందే టోకెన్లు పొందాలని నిబంధన పెట్టడమే దారుణం. అలా కాకుండా తిరుమలలో క్యూలైన్లలో వచ్చిన వారికే దర్శనం కల్పించివుంటే ఈ దారుణం జరిగివుండేది కాదు. తిరుపతిలో టోకెటనలు పొందాలనడమే దారుణం. క్యూలైన్లో ఉన్న భక్తులను ఒక్కసారిగి విడిచిపెట్టడంతో తోపులాట జరిగిందని, ఒకరినినొకరు తోసుకుంటూ పోవడంతో ఈ ఘటన జరిగిందని అక్కడ ఉన్నవారు చెబుతున్నారు. సరిగా భద్రత లేదని 3, 4గురు పోలీసులు ఉన్నారని.. తొక్కిసలాట జరిగినప్పుడు 20 మంది వరకు వచ్చారని తెలిపారు. నాలుగు లైన్లలో ఉన్నవారిని ఒక్కసారి వదలడంతో ఈ సమస్య వచ్చిందని అంటున్నారు. ప్రతి ఏడాది తాము వైకుంఠ ఏకాదశికి తిరుమల వస్తామని, ఇలా జరగడం ఇది మొదటిసారని భక్తులు తెలిపారు. నిజానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసినా, లేకుంటే దర్శనం కోసం నేరుగా వచ్చిన వారికి మాత్రమే టోకెన్లు జారీ చేసినా ఈ దుర్ఘటన జరిగివుండేది కాదు. కానీ అలా కాకుండ రెండ్రోజుల ముందే భక్తులు వచ్చేలా చేసి, క్యూలైన్ల వద్ద పడిగాపులు కాచేలా చేయడం ఎంతవరకు సమంజసమో టిటిడి పెద్దలు చెప్పాలి. శ్రీవారిమీద భక్తితో వేలకోట్లు టిటిడికి భక్తులు చెల్లిస్తున్నా విఐపిల సేవలు తరిస్తున్నారు. వారికే దర్శనం విషయంలో పెద్దపీట వేస్తున్నారు. కొండపైనే ఏర్పాట్లు చేసి, టోకెన్లు ఇచ్చి ఉంటే ఈ తొక్కిసలాట జరిగేదికాదు. తిరుపతిలో టిక్కెట్లు ఇవ్వడంతో భక్తుల సంఖ్య పెరిగిందని దానికి తగ్గట్టుగా పోలీసు భద్రత లేదని అరథం అవుతోంది. భక్తులను క్యూలో ఒక్కసారిగి విడిచిపెట్టకూడదని.. ఒక్కొక్క క్యూలైన్ విడిచిపెడితే తొక్కిసలాట జరిగేది కాదని కూటా అంటున్నారు. ఒకటో కంపార్టుమెంట్ నుంచి వదిలితే బాగుండేదని, అలా కాకుండా 4, 5 క్యూలైన్లు విడిచిపెట్టారని దీంతో అంతా ఒకేసారి రావడంతో తోపులాట జరిగిందని భక్తులు తెలిపారు. ఒక్కసారిగా గేట్ తీసినప్పుడు భక్తులంతా తోసుకుని వచ్చారని.. తెలిపారు. పురుషులు కూడా మహిళలు, పిల్లలు ఉన్నారని చూసుకోవడం లేదని తోసుకుంటూ వచ్చారని అర్థం అవుతోంది. నిజానికి శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల విషయంలో ఆదినుంచీ టిటిడిది నిర్లక్ష్యమే. వేలమంది వస్తుంటే అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయకుండా..విఐపిలను ప్రసన్నం చేసుకునే పనిలో ఉంటున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీని కోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసిందని చెబుతోంది. తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ యంత్రాంగం తొలుత నిర్ణయించింది. అయితే... బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9 గంటల నుంచి భక్తులను పంపించడం మొదలుపెట్టారు. దీంతో కేంద్రాల వెలుపల నిరీక్షిస్తున్న భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో తొక్కిసలాటలు జరిగాయి. మరీ ముఖ్యంగా... బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డరు. వారిని రుయా ఆస్పత్రికి తరలించారు. నిజానికి ఇక్కడ భక్తులను అదుపు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కానీ, తగిన పోలీసు సిబ్బంది కానీ లేదని అర్థం అవుతోం. వైకుంఠద్వార దర్శనం టోకెన్ల కోసం పెద్ద సంఖ్యలో భక్తులొస్తారని తెలిసీ.. అందుకు తగ్గట్లు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని స్పష్టంగా తెలుస్తోంది. విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత లేకుండా టిటిడి అధికారులు వ్యవహరించారు. ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇకపోతే సాధారణ రోజుల్లో కూడా తిరుమలలో కంపార్టుమెంట్లలో కూచోబెట్టడం, ఒక్కసారిగా వదలడం, తోపులాట జరిగేలా చేస్తున్నారు. తిన్నగా భక్తులు స్వామిని దర్శించుకునే పరిస్థితి లేదు. తిరుమల విధానాల్లో సంస్కరణలు రావాలి. నేరుగా వచ్చే భక్తులు దర్శనం చేసుకునే వెసలుబాటు ఉండాలి. ఆన్‌లైన్‌తో పాటు, ఆఫ్‌లైన్ విధానం బలపడాలి. శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులను కూడా క్యూలో తోసేస్తున్నారు. వారు టిక్కుట్లు పొందాక సరైన వసతి కల్పించడం లేదు. వసతి కోసంమరోచోటికి పరుగెత్తాలి. అక్కడ రాజముద్ర వేసుకున్నాక మరోచోటికి పరుగెత్తాలి. ఇలాంటి గందరగోళం లేకుండా సింగిల్ విండో విధానంలో దర్శనం, వసతి టిక్కెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే తాజా దుర్ఘటన నేపథ్యంలో తిరుమలలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.

విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కోసం ఆర్. ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా తోటి అధ్యాపక బృందంతో కలిసి విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి అందజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ అర్జీ పత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సత్వరమే స్పందించి సంబందిత మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఇదే రోజు సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సుందరీకరణ పనులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళీ స్వామి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి, కార్పొరేటర్ మహంకాళి స్వామి కి, మున్సిపల్ కార్పొరేషన్

అధికారులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముస్తఫా, ఇతర నాయకులు కాంపెల్లి సతీస్, పాతిపెల్లి ఐలయ్య, గట్ల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివరావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సుబ్బారావు, సీనియర్ అధ్యాపకులు ఎన్. సి. సి. లెఫ్టినెంట్ బి. తిరుపతి, పి. సవిత, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. నరేష్, డా. కిరణ్మయితో పాటు డా. శారద, డా. శంకరయ్య, పి. శ్రీదేవి, డా. సురేష్, వి. ఆంజనేయులు, డా. అజయ్ కుమార్, డా. రామకృష్ణ, డా. నరేష్, డా. స్రవంతి, కే. అరుణ, ఎస్. సారయ్య, ఇతర అధ్యాపకేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, ఎన్. సి. సి. కాడేట్స్ పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు మేధాశక్తి దోహదపడతాయి

## ముగ్గులు వేయడం ఆరోగ్యానికి మేలు



గోదావరిఖని యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: ముగ్గుల పోటీలు మేదశక్తి దోహదపడతాయని, ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్,సురభి శ్రీధర్ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో, ప్లే స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్.సురభి శ్రీధర్, అంజనిపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రాల సురేష్, పాఠశాల కరస్పాండెంట్ రేణిగుంట తిరుపతి, హాజరై మాట్లాడారు.రంగోలి' అనేది సంస్కృత పదం 'రంగవల్లి' నుంచి వచ్చింది. 'రంగ్?' అంటే 'రంగు', 'అవల్లి' అంటే 'వరుసలు, గీతలు' అని అర్థం. ఇంటి ముందు ముగ్గు పెడితే మంచి జరుగుతుందని, ఇంట్లోకి అతిథులకు ఆహ్వానించడానికి గుర్తు అని చెప్తుంటారు. ముఖ్యంగా సిరిసంపదలనిచ్చే లక్ష్మీ దేవిని ఇంట్లోకి ఆహ్వానించినట్లు భావిస్తారు అని తెలిపారు.ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముగ్గులు మహిళలోని మేధాశక్తికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మల దేవి, ప్లే స్కూల్ అధ్యాపకులు సుస్మిత, స్వప్న ,వాణిశ్రీ, సుమలత, మాధవి, అనుష తో పాటు శిరీష, రంజిత్ కుమార్ యాదవ్, వెంకటేష్, కిషోర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 పైన త్రీడి ఆర్ట్

### -త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ ను ప్రత్యేకంగా అభినందించిన గోదావరిఖని ఏసిపి రమేష్




మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో భారత ప్రభుత్వం మనల్ని అప్రమత్తం చేయడానికి ఈమధ్య ప్రవేశపెట్టిన కాలర్ ట్యూన్ లో చెప్పబడే టోల్ ఫ్రీ నెంబర్ 1930 పైన ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ ని చూసి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ ద్వారా గానీ, మెసేజ్ ద్వారా గానీ, లింక్ ద్వారా గానీ మోసపోయి చాలామంది ఇబ్బంది పడ్తున్నారు. ఇలా మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలనీ, ఏదైనా మోసం జరిగినట్టు అనిపిస్తే వెంటనే 1930 కి ఫోన్ చేయాలని భారత ప్రభుత్వం హెచ్చరిస్తుంది. విన్నదానికన్న , చూసినదాని ప్రభావం ఎక్కువ ఉంటుందనీ, ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి కృష్ణ చేస్తున్న ప్రయత్నాన్ని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. కళ కేవలం వినోదానికి మాత్రమే కాకుండా సమాజంలో ముఖ్యమైన విషయాల కోసం కూడా ఉపయోగపడుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు.. త్రీడీ ఆర్ట్ ద్వారా సమాజంలో అవగాహన తెచ్చే చాలా విషయాల పైన దాదాపు 20 నిమిషాల పాటు ఏసీబీ త్రీడి ఆర్టిస్ట్ కృష్ణ, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత ఖాజా మొయినుద్దీన్ చర్చించుకున్నారు. త్రీడీ ఆర్ట్ కి ఆకర్షితులైన కార్యాలయ సిబ్బంది ఆసక్తిగా ఫోటోలు దిగారు.

## మరోసారి బీజేపీ మంథని మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విరబోయిన రాజేందర్



మంథని యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: మరోసారి మంథని మండల బీజేపీ అధ్యక్షుడుగా విరబోయిన రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమయ్య ప్రకటించారు. బీజేపీ పార్టీ ఇటీవల పార్టీ బలోపేతంకై సభ్యత్వ నమోదు కార్యక్రమలు నిర్వహించడంతో పాటు పార్టీ సంస్థాగత ఎన్నికలకు శ్రీకారం చుట్టింది అందులో బాగంగా ఇటీవల మండల అధ్యక్ష పదవులకు జిల్లా కేంద్రంలో నామినేషన్ స్వీకరించింది ఇందులో భాగంగా గురువారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్నగారి భూమయ్య మండల అధ్యక్షులను ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి అవకాశం ఇచ్చిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు నా నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు,జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న గారి భూమయ్య, జిల్లా ప్రాబరి అరుముల్ల పోశం లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మరింత కష్టపడతానని అన్నారు.

## నీటి సంపులో పడి కూలీ మృతి

జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఓ కూలీ నీటి సంపులో పడి అర్దాంతరంగా తనువు చాలించాడు. ఈ విషాదకర సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బిహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీ సచిన్ చౌదరి(38) కొద్ది రోజుల నుంచి స్థానిక శివరామకృష్ణ ఆగ్రో ఇండస్ట్రీ రైల్ మిల్లులో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అతను బాయిలర్‌కు వాడే నీటి సంపు వద్ద వద్ద కూర్చొని ఉండగా ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని షీ టీం ఇన్చార్జి మల్లన్న మహిళా ఇన్చార్జి స్నేహలతలు అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ (టి ఎస్ ఎం ఎస్) విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపు లకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతు న్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, ప్రిన్సిపాల్ ఎండి. షాదుల్ మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## 2 లక్షల 50 వేల ఎల్వోసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

### - బాధితురాలికి ఎల్వోసి పత్రాల అందజేత



మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన బొంపెల్లి సరోజన అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50 వేల ఎల్వోసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలోఎల్వోసి పత్రాలను అందజేశారు.

## కంటి ఆపరేషన్స్ కు 42 మందిని పంపించే వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన పర్యావరణ ప్రేమికులు

## డాక్టర్ గొళ్ళ భూపతి రావు




భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: భద్రాచలం గురువారం మారుతి నర్సింగ్ కళాశాల వద్ద 42 మందికి కంటి చూపు ఆపరేషన్స్ కొరకు పుష్పగిరి కంటి ఆసుపత్రి హైదరాబాద్ కు వెళ్ళే వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన పర్యావరణ ప్రేమికులు లయన్ డాక్టర్. గోళ్ళ భూపతి రావు, లయన్ జి. శివ శంకర్ రావులు. ఇప్పటివరకు 742 మందినీ కంటి ఆపరేషన్లు చేయుటకు పంపగా 736 మందికి కంటి ఆసుపత్రి లో ఆపరేషన్స్ విజయవంతం గా నిర్వహించి అందరికీ కళ్లజోళ్లు జిల్లా కలెక్టర్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయటం జరిగినది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మారుతి నర్సింగ్ కళాశాల, లయన్ క్లబ్, వాసవి క్లబ్ యూఎస్ఏ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగినది. ఈ కార్య్రమానికి ఎంతో శ్రమించి విజయ వంతం చేయటం లో తనదైన ముద్రను వేశారు లయన్ డాక్టర్. యెస్ ఎల్. కాంతా రావు , అధ్యక్షులు, రెడ్ క్రాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లయన్ వేగి సూర్యనారాయణ స్టేట్ రెడ్ క్రాస్ కౌన్సిల్ మెంబర్, సీతారాం రెడ్డి, సెక్రటరీ, నర్సింగ్ స్టాఫ్ ,విద్యార్థినులు మరియు కంటి ఆపరేషన్ కొరకు వెళ్ళే వారి బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంతా రావు మాట్లాడుతూ 742 మందికి నేత్రదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అదేవిదంగా ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియ చేసారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : ప్రగతికి దారులు వేసి శాంతి కొరకు పోరాడాలని అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఒకవైపు కొనసాగిస్తుంటే మరోవైపు సామ్రాజవాద దోపిడి శక్తులు యుద్ధాలను వ్యాపారంగా చేసుకుంటూ ప్రపంచాన్ని ప్రపంచ శాంతియుత సహజీవన విధానానికి దూరం చేస్తున్నారని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే వి ఎల్ పునరుద్ఘాటించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షుడు తొగటి మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలస్తే నాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం రష్యా ఉక్రేణ మధ్య జరుగుతున్న యుద్ధం వలన ప్రపంచానికి నష్టమే గాని ప్రగతికి దారులు వేసే చర్యలు కావని మేధావులు, అభ్యుదయవాదులు శాంతికాముకులు ప్రగతిశీరులంతా ఐక్యంగా యుద్ధాలకు వ్యతిరేకంగా గళం విప్పాలని ప్రపంచశాంతి సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యవాదులు శాంతికాముకులు ప్రజాస్వామ్యం సెక్యులరిజ, రాజ్యాంగ విలువలో పరిరక్షణ కోసం మతసామరస్యం కోసం భావన ప్రకటన స్వేచ్ఛ మానవ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతూ ప్రపంచ శాంతి సాధన కోసం అంత కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, రంగారెడ్డి జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి పోల గాని రవి, జిల్లా కార్యదర్శి గుగులోతు రాజారాం, బూర వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చామల అశోక్ కుమార్, నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పిఎల్ లో బిఎంఆర్, సి ఆర్ ఆర్, ఎస్ ఈ కే ల విజయం



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : మెదక్ జిల్లా రామయంపేట పట్టణంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ మ్యాచ్ లలో బిఎంఆర్, సి ఆర్ ఆర్, ఎస్ ఈ కె టీములు విజయం సాధించి ప్రతిభను చాటాయి. రామాయంపేట కళాశాల మైదానంలో గురువారం జరిగిన మొదటి మ్యాచ్ లో బిఎంఆర్, జెటి టీంలు పోటీ పడగా బిఎంఅర్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండవ మ్యాచ్లో పిఎన్ఆర్, సి ఆర్ ఆర్ టీమ్ లు పోటీపడిగా సి ఆర్ ఆర్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ లో ఎస్ ఈ కే , సి ఆర్ఆర్ పోటీ పడగా ఏసీకే 28 పరుగుల భారీ విజయం సాధించింది. మొదటి మ్యాచ్ కు టీయూడబ్ల్యూజే( ఐజేయు)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా మెన్ ఆఫ్ ది మ్యాచ్ అందించగా, రెండవ మ్యాచ్ కు టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు, మూడవ మ్యాచ్ కు ఆర్గనైజర్ వెన్నెల కిరణ్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్, రామాయంపేట ప్రెస్ క్లబ్ జేఏసి అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు, మున్సిపల్ కౌన్సిలర్ లు దేమే యాదగిరి, సుందర్ సింగ్, పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, చింతల స్వామి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, డాక్టర్ సతీష్ , నిర్వాహకులు మల్లేష్ బసన్నపల్లి, ఉమా మహేష్, సతీష్, వెన్నెల కిరణ్, ఆర్కే మల్లేశం, సుభాష్ రాథోడ్, తో పాటు

# గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు

## గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగరామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం చికోడు జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు షెడ్యూల కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ముందుగా విద్యార్థుల భోజనశాలను, స్టోర్ రూమ్ను పరిశీలించి మెనూ అమలు తీరును హై స్కూల్ ప్రధానోపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలో కలెక్టర్ టీచర్ గా మారి పాఠాలు బోధించి ప్రశ్నలతో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే మెనూ సమర్థవంతంగా అమలు చేసున్నామని తెలిపారు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చీకోడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల, పట్టణ బీ జే పీ నూతన కార్యవర్గం ఎన్నిక




రామాయంపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : మెదక్ జిల్లా రామాయంపేట మండల, పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా గురువారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో రామాయంపేట పట్టణ అధ్యక్షులుగా శీలం అవినాష్ రెడ్డి, మండల అధ్యక్షునిగా గొల్లపల్లి నవీన్ గౌడ్ ఎన్నికయ్యరు. వీరిని బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ పంజా విజయ్ కుమార్ ఎలక్షన్ ఇంచార్జ మీసాల చంద్రయ్య లు పార్టీ బాధ్యతలు అప్పగించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని దేశం కోసం ధర్మం కోసం 2028 రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో జెండా ఎగరవేస్తామని ఖాయమని తెలిపారు. నుతంగా ఎన్నికైన ఇద్దరు అధ్యక్షులు ఇందుకు సహాయ సహకారాలు అందించిన ఎంపీ మాధవ లేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులకు మా సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసుల పనితీరుకు క్యూ ఆర్ కోడ్.

## -పోలీసు పనితీరును ప్రజలు ఆన్లైన్ లో తెలుపవచ్చు

## -ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : పోలీసు అందిస్తున్న సేవల పై ప్రజలు అభిప్రాయం తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు శాఖ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తెచ్చినదని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో క్యూఆర్ కోడ్ పోస్టర్ అను అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, డి సి ఆర్ బి డీఎస్పీ మట్టయ్య లతో కలిసి అవిస్కరించారు. ఈ క్యూఆర్ ఇంటర్నెట్ మధ్యమాల ద్వారా స్కాన్ చేసి వివరాలు నమోదు చేయవచ్చు అని తెలిపినారు. సిటిజన్ ఫీడ్బ్యాక్ ను తెలియజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు సిటిజన్ ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్ ను ప్రారంభించడం జరిగింది. గతంలో పోలీసుల సేవలపై పిర్యాదుదారుల కు ఫోన్ చేసి అభిప్రాయాలు సేకరించేవారు. ప్రస్తుతం ఈ క్యూఅర్ కోడ్ ము స్కాన్ చేసి పిటిషన్, ఎఫ్ఐఆర్, ఈ చలాన్, పాస్పోర్ట్ ధ్రువీకరణ మరియు ఇతర అంశాలపై, పోలీసు అధికారుల ప్రతిస్పందన మరియు ప్రవర్తన వారి అభిప్రాయాలను నమోదు చేయవచ్చును. పోలీస్ స్టేషన్లో అధికారులు సేకరించిన అభిప్రాయాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లో రేటింగ్ చేయబడతారని తెలియజేశారు. ఈ విధానం పోలీసు సిబ్బందిలో బాధ్యత పారదర్శకతను పెంచుతుందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ప్రతి పోలీసు కార్యాలయం నందు ఈ క్యూఆర్ కోడ్ను ప్రజలకు అందుబాటులో ఉండేదా ప్రదర్శిస్తామన్నారు. ఈ క్యూఆర్ కోడ్ ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ లలో ప్రజలకు సులభంగా కనిపించే విధంగా రిసెప్షన్ సెంటర్, స్టేషన్ హౌస్ అధికారి రూమ్ నందు, ప్రజలు వేచి ఉండే గది నందు, బయటి ప్రవేశ ద్వారం వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డి సి ఆర్ బి డీఎస్పీ మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, ఐటీ కోడ్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : అక్షర పౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో సంకినేని కృష్ణారావు ఎస్ కె ఆర్ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో శనివారము సూర్యాపేట జిల్లా స్థాయి అక్షర సంక్రాంతి సంబరాలు మినీ ట్యాంక్ బండ్ సూర్యాపేట నందు నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. మన తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, గాలి పతంగులు ఎగరవేయుట, మహిళా కోలాట పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ 2016, ద్వితీయ 1516, తృతీయ 1016, కన్సోలేషన్ 516 విలువ గల చీరలు, కోలాట విజేతలకు ఇదే విలువగల నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ముగ్గులపోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక బహుమతి అందజేస్తామని తెలిపారు. ఈ సంక్రాంతి సంబరాలు మధ్యాహ్నం 3 గంటలకు మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రారంభమవుతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 70362 59922 ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాస్, ప్రోగ్రాం కన్వీనర్స్ సొల్లేటి ఉపేంద్ర చారి, బత్తుల ఉపేందర్, షేక్ నజీర్ భాషా, అక్షర సభ్యులు నరాల తిరుమలరెడ్డి, నెల్లూరు పాపయ్య, వై. సుభాష్ చంద్రబోస్, రాచకొండ నాగయ్య, వీర్లపాటి వెంకన్న, కాసర్ల సైదులు, రాచకొండ ప్రభాకర్,బానాల రాంరెడ్డి, అప్పారావు, యాస శృతి, మర్రు ప్రియాంకలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి.

## -విద్యావంతులైన యువతను ప్రోత్సహించండి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి తెలంగాణ జన సమితి కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మార్జున్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సూర్యాపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లా డుతు స్థానిక సంస్థలలో విద్యావ%శీ%తులైన నిజాయితీపరులైన యువకులను రాజకీయాలకు తీసుకొచ్చి వారిని ప్రోత్సహించి ఎన్నికల్లో నిలబెట్టాలని ఆయన పార్టీ నాయకులను కోరారు. నేటి పరిస్థితుల్లో రాజకీయాలు కొంతమంది చేతిలోనే బందీ అయిపోయి డబ్బులు మద్యం పంచడమే ఎ జెండాగా నడుస్తుందని వీటికి భయపడి విద్యావంతులయిన యువకులు రాజకీయాలకు దూరంగా పారిపోతున్న పరిస్థితి ఉన్నదని ఈ పరిస్థితిని మార్చుట కొరకు జన సమితి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామాలలో నిత్య పైరవీకారులు వివిధ దాన్ధాలు చేసే వ్యక్తులు ఎన్నికలను గందరగోళపరుస్తూ తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తారని వీటన్నింటి పట్ల అప్రమత్తంగా ఉండి నిరంతరం ప్రజలను చైతన్యవంతులు చేసే కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్. పార్టీ జిల్లా కార్యద్శి బొడ్డు కిరణ్ గౌడ్ ,రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి , ఎస్ సి సిల్ జిల్లా కన్వీనర్ బచ్చలకురి గోపి ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, పెంపహాడ్ మండల కన్వీనర్ పాను గోత్ సూర్యనారాయణ , చివ్వేమ్ల మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయక్ , విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్, సూర్యాపేట మండల కోఆర్డినేటర్ ఏనుగు మదుసూధన్ రెడ్డి ,యువజన సమితి నియోజకవర్గ కన్వీనర్ బానోత్ సైదా నాయక్, పార్టీ జిల్లా నాయకులు మల్సూర్ పట్టణ ఎస్టీ సెల్ కన్వీనర్ దేవత సతీష్ మైనార్టీ సెల్ నాయకులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు

# ఛాంపియన్ షిప్ పోస్టర్ ఆవిష్కరణ




సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 : సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12,13,14 వ తేదీలలో నిర్వహించే ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కూల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ వాల్ పోస్టర్ ను గురువారం సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఫుట్బాల్ టీమ్స్ కి అల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ అక్బర్ నవాబ్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు కరిగే టోర్నమెంట్ లో దాదాపు 20 స్కూల్ టీం లు భాగస్వాములు కానున్నాయన్నారు. కార్యక్రమం లో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ హరిశ్, జాయింట్ సెక్రటరీ సాజిద్ పాల్గొన్నారు.



**మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు సర్వే నెంబర్ 1013 లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై హైకోర్టు రిట్ పిటిషన్ నెం. 41697/2022 తేది: 16.11.2022 నందు ఉత్తర్వులు ఇచ్చియున్నారని,ఈ యొక్క ఉత్తర్వులను గౌరవించకుండా వొల్లాల నవ్య తండ్రి సత్యనారాయణ అక్రమ నిర్మాణము మరల మొదలు పెడుతున్నారని పేర్కొంటూ మంథని పట్టణానికి చెందిన మేడగోని శ్రీనివాస్ గౌడ్ గురువారం మంథని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఇట్టి అక్రమ నిర్మాణము మీద హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ను కోరారు. ఫిర్యాదు చేసినా గాని రెండవ అంతస్తు పైన గాని, సెట్ బ్యాక్ గాని ఇప్పటి వరకు దానిని కూల్చలేదని, . హైకోర్టు ఉత్తర్వులు జారీ జారీ చేసిన మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఇప్పటికైన హైకోర్టు సూచన మేరకు సెట్ బ్యాక్ మీద, రెండవ అంతస్తు పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

మొదలైంది.ఎంత అనుభవం ఉన్నా కాలం కలిసి రాకుంటే. ఎవరైనా డీలా పడాల్సిందే. అలా వైసీపీ ఓటమి తర్వాత తమ్మినేని కూడా ఇబ్బందులుపడుతున్నారు. 2024 ఎన్నికల్లో తమ్మినేని సీతారాం ఓటమి తర్వాత సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించి శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించింది హైకమాండ్. ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా చింతాడ రవికుమార్‌ని నియమించారు.ఇక అప్పటి నుంచి తమ్మినేనితో పాటు ఆయన వర్గం అసంతృప్తిగా ఉన్నారనే టాక్ లోకల్‌లో రీసౌండ్ చేస్తోంది. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు జరిగినా.. ఎక్కడా తమ్మినేని కనిపించడం లేదు. ఆమదాలవలస వైసీపీ పగ్గాలను తమ్మినేని వారసుడు వెంకట చిరంజీవి నాగ్‌కి అప్పగిస్తారని లోకల్‌లో తెగ ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో అధిష్టానం చిరంజీవినాగ్‌ను కాదని చింతాడ రవికుమార్‌కు బాధ్యతల్ని అప్పగిచారు. దీంతో అప్పటి నుంచి వైసీపీ అధిష్టానంపై తమ్మినేని కుటుంబం కాస్త గుర్రుగానే ఉందని గాసిప్ వినిపిస్తోంది.సోషల్ మీడియా వచ్చి దూరం అనే మాటను చెరిపేసింది. ప్రపంచాన్ని సింగిల్ విలేజ్‌గా మార్చేసింది. ఎక్కడా ఏ మూలనా ఏం జరిగినా ప్రపంచమంతా చాటి చెబుతుంది. ఈ సోషల్ మీడియా ఓడలను బండ్లను చేయగలదు. బడ్లను ఓడలను చేయగలదు. చాలా మంది సోషల్ మీడియాను బ్రహ్మాస్త్రంగా వాడుకొని పొలిటికల్ లీడర్లుగా ఎదిగిపోయారు. అయితే అప్పుడప్పుడు సోషల్ మీడియాలో నిజాన్ని అబద్ధం డామినేట్ చేస్తోంది. సత్యం డిలేట్ అయిపోయి అసత్యం ఫార్వర్డ్ అవుతుంది. ఇలా ఇప్పటి వరకు ఎంతోమంది నేతలు చిక్కుల్లో



పడ్డారు.ఇది ఇలా సాగుతుంటే రెండు నెలలుగా వైసీపీ క్యాడర్‌కి సైతం తమ్మినేని టచ్‌లోకి రావడం లేదట. నిజం చెప్పాలంటే ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారా అనే అనుమానం లోకల్ కార్యకర్తలకు కూడా కలిగింది. ఇక్కడే తమ్మినేనికి అసలు చిక్కువచ్చి పడింది. సీతారాం పార్టీ మారబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కొన్ని సోషల్ మీడియా సంస్థలు ఒక్క అడుగు ముందుకేసి.. తమ్మినేని జనసేన వైపు చూస్తున్నారని కొందరు.. లేదు లేదు బీజేపీ ఆఫీస్ బాట పడతారని ఇంకొందరి తమ్మినెయిల్ తగిలించి వీడియోలు వదిలేశారు. ఇక ఆ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. తమ్మినేని కూడా టచ్‌లో లేకపోవడంతో వైసీపీ క్యాడర్ కూడా ఇదే నిజమే అని ఫిక్స్ అయ్యారట.రెండు నెలల సుదీర్ఘ విరామం తర్వాత సిక్కోలు జిల్లాకు ఎంట్రీ ఇచ్చిన సీతారాం.. సోషల్ మీడియా ప్రచారం చూసి షాక్ ఐపోయారు. తానేంటి పార్టీ మారడం ఏంటని తల పట్టుకుంటున్నారట. ఇంతలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆమదాలవలసలో సీతారాం ఇంటికి వెళ్లడంతో ఏదో జరుగుతుందనే అనుమానం మరింత బలపడింది. తమ్మినేని పార్టీ మారబోతున్నారని.. ఆయన్ని బుజ్జగించేందుకే స్వయంగా బొత్స వచ్చారంటూ సిక్కోలు పొలిటికల్ సర్కిళ్లలో పుకార్లు షికార్లు చేశాయి.తాను పార్టీ మారడం లేదు మహా ప్రభో అంటూ తమ్మినేని క్లారిటీ ఇచ్చేశారు. తన కుమారుడి ఆపరేషన్ కోసం వేరే రాష్ట్రానికి వెళ్లాల్సిం వచ్చిందని వివరణ ఇచ్చారు. అందుకే పార్టీ క్యాడర్‌కి టచ్‌లోకి రాలేదని చెప్పుకువచ్చారు. పీకపోయినా ఎవరైనా పవన్‌కల్యాణ్ వైపు వెళ్తారా అంటూ వివరణ కూడా ఇచ్చారట. ఇటు బొత్స సత్యనారాయణ కూడా తమ్మినేని కుమారుడి ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికే వచ్చానని చెప్పుకువచ్చారు.తమ్మినేని మనసులో ఏముందో గాని.. సోషల్ మీడియా మాత్రం ఆయనికి కంటిమీద కునుకులేకుండా చేసింది. వైసీపీ క్యాడర్‌నే నమ్మించేంతలా ప్రచారాన్ని ఊదర గొట్టింది. అయితే నిప్పు లేనిదే పొగ రాదనే ప్రచారం మళ్లీ మొదలైంది. మొత్తానికి ఈ ఎపిసోడ్‌లో సోషల్ మీడియా అంచనాలు తలకిందులవుతాయా. లేదంటే నిజమే అవుతాయా.? అన్నది కాలమే నిర్ణయించాలి.

# సంక్రాంతి పండుగకి ఉరికెళ్తున్నారా... జాగ్రత్త..

## పోలీస్ వారి సూచనలు పాటించండి : రామగుండం పోలీస్ కమిషనర్..



**మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** సోషల్ మీడియాలో మీ లోకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళు_న్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, సమాచారం అందించాలి లేని యెడల 100 డయల్ చేయండి అని రామగుండం కమిషనర్ సూచించారు. సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారు ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెల్లాలని తెలిపారు సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిదాన్నారు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తారు మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్,సెక్యూరిటీ గార్డ్,సర్వెంట్ గా నియమించుకోవాలన్నారు. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చని సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలిఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలన్నారు. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదన్నారు. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి డయల్ 100కు కాల్ చేయండి ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది అని సీపీ తెలిపారు.

# ఎమ్మెల్యే వినోద్ చొరవ తోనే తాండూర్ అభివృద్ధి

**తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చొరవతోనే తాండూరు మండలం లో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు .గురువారం మండలంలోని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్థానికంగా ఉండడం లేదని, ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేసిన ఆరోపణలు అర్ధరహితమన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతోనే మండలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు నడుస్తున్నాయన్నారు. తాజాగా మహిళా శక్తి పేరిట సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సిద్ధ%శీ% చేసిందన్నారు తాండూర్ ఎంవీ కే-1 గని ప్రాంతంలో, రేచిని ,తాండూర్ గ్రామాల్లో పలుచోట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు . ఇప్పటికే మంజూరైన నాలుగు ఓపెన్ జిమ్ముల ఏర్పాటు కూడా త్వరలోనే చేవడం



జరుగుతుందన్నారు . తాండూర్ లో స్టేడియం ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయని స్థల ప్రతిపాదన అనంతరం స్టేడియం ఏర్పాటుతో ఎన్నో ఏళ్లుగా క్రీడాకారులు ఎదురుచూసిన వారి కల కూడా నెరవేరబోతుందన్నారు దీంతో పాటు ఎన్నో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు జరుగుతున్నాయని త్వరలోనే మరిన్ని నిధులు తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి పదం పైపు తీసుకెళ్లడమే ఎమ్మెల్యే వినోద్ ధ్యేయమన్నారు ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు.మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు గట్టు మురళీధర్,మాజీ జడ్పిటిసి సాలిగామ బానయ్య యువజన నాయకుడు గణపతి అంజి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ కు అమరావతి రైతులు అడ్డు

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** అమరావతి రాజధాని నిర్మాణం పై ఫోకస్ పెట్టారు చంద్రబాబు . గత అనుభవాల దృష్ట్యా పనులు వీలైనంతవరకు వేగవంతంగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. అదే సమయంలో రోడ్డు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ముందుకు వస్తోంది. ఒకవైపు అమరావతి రాజధాని పనులతో పాటు సమాంతరంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఈ విషయంలో కేంద్రం కూడా సానుకూలంగా ఉండడంతో పనులను పరుగులెత్తించాలని చంద్రబాబు భావిస్తున్నారు. కానీ దీనికి అమరావతి రైతులుఅడ్డుపడుతుండడం విశేషం. ఇన్ని రోజులు చంద్రబాబు కోసం పరితపించిన వారు ఇప్పుడు వ్యతిరేకిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా గుంటూరు, విజయవాడ నగరాలను అనుసంధానం చేస్తూ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు ఈ లైను నిర్మించనున్నారు. నంబూరు జంక్షన్ గా చేయనున్నారు. తద్వారా అమరావతి రాజధాని నిర్మాణానికి రెండు నగరాలు అనుసంధానం కానున్నాయి. గుంటూరు వెళ్లే అవసరం లేకుండా చెన్నై తిరుపతి కూడా వెళ్ళిపోవచ్చు. ప్రస్తుతం ఈ రైల్వే లైన్ కు సంబంధించి సర్వే జరుగుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో అధికారులు భూమిని సేకరించాల్సి ఉంది. దీనికి గాను నోటిఫికేషన్ జారీ చేశారు. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అమరావతిని నిర్మించేందుకు 29 గ్రామాల పరిధిలో భూ సమీకరణ ఎలా జరిగిందో.. అలానే తమ భూములు తీసుకోవాలని ఇక్కడి రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా కంచి కర్ల మండలంలో భూసేకరణ జరుగుతోంది. అయితే ఈ లైన్ ఏర్పాట్లు భాగంగా భూములు కోల్పోతున్నవారు తమ కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం కావాలని కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో రోడ్ల మరమ్మతులతో పాటు కొత్త రహదారులు వేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అధికారులకు షాక్ తగులుతోంది.ఒకవైపు వీలైనంత త్వరగా అమరావతి ప్రాజెక్టులను పూర్తి చేయాలని చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 నాటికి పూర్తిస్థాయిలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర పాలనతో పాటు సమాంతరంగా అమరావతి పై ఫోకస్ పెట్టారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అమరావతి రైతుల నుంచి కొత్త కోరికలు వస్తుండడంతో.. ప్రభుత్వానికి షాక్ తగిలినట్లు అవుతోంది. అయితే ఈ కొత్త రైల్వే లైన్ విషయంలో రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలపై ప్రభుత్వం ఎలా ముందుకెళ్తుందో చూడాలి.

# మన బ్రతుకులు మారేది ఎన్నడు!

**ప్రముఖ గాయకుడు, సంఘ సేవకులు,**

**గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో**

**శశి రాగాలు, వీడియో ఆడియో ఆవిష్కరణ**

**,ఖని, కూరగాయల మార్కెట్లో ఆత్మీయుల సమక్షంలో**

**అంగరంగ వైభవంగా ఆడియో వీడియో రిలీజ్ ఫంక్షన్**



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** ప్రముఖ గాయకులు సంఘ సేవకులు, కోల్ బెల్ట్ ప్రాంత కళామతల్లి ముద్దుబిడ్డ, గద్దల శశిభూషణ్ స్వరకల్పనలో రూపొందించిన, మన బతుకులు మారేది ఎన్నడు,, ఆడియో వీడియో యూట్యూబ్ ఛానల్,శశి రాగాలు, పేరిట బుధవారం గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ హోల్ సేల్ అసోసియేషన్ అధ్యక్షులు దుండ మల్లేష్ ఆధ్వర్యంలో ఆత్మీయుల మధ్య అంగరంగ వైభవంగా ఆవిష్కరణ జరిగింది, ప్రముఖ జర్నలిస్టు స్వచ్ఛంద సంస్థల సలహాదారులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఆడియో వీడియో ఆవిష్కరణ కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది దు%శీ%దెమల్లేశం, ప్రముఖ బుల్లితెర వెండితెర దర్శకులు దామెర శంకర్, ప్రముఖ,సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,,లు, అతిథుల అందరి సమక్షంలో ఆవిష్కరించారు, సామాన్య ప్రజల బతుకులను కళ్ళకు అద్దినట్టు ఆడియో వీడియో రూపొందించిన, గాయకులు గద్దల శశి భూషణ్ ను, పలువురు అభినందించారు, ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రజల ప్రధానంగా హోల్ సేల్, కూరగాయల మార్కెట్, చికెన్,మటన్, ఫిష్ మార్కెట్ వ్యాపారులతో అవినాభావ సంబంధంతోపాటు మార్కెట్ కి వచ్చే వినియోగదారులను ఆత్మీయంగా పలకరించే గద్దల శశిభూషణ్ మరిన్ని ప్రజల బతుకులకు సంబంధించిన వీడియో ఆడియోలు చేయాలని పలువురు అతిథులు కోరారు, మన బ్రతుకులు మారేది ఎన్నడు వీడియోలో నటించిన దామెర రాజేష్ ను కూడా పలువురు అభినందించారు, ఎన్నో వ్యాయా ప్రయాసలకోర్చి ఆడియో వీడియో రిలీజ్ చేసిన గద్దల శశి భూషణ్ ను, కూరగాయల మార్కెట్ చికెన్ మార్కెట్, ఫిష్ మార్కెట్, మటన్ మార్కెట్ అసోసియేషన్ నాయకులు వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు దయానంద్ గాంధీ అధ్యక్షతన,జరిగిన కార్యక్రమంలో గోదావరిఖని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది, దు%శీ%దే మల్లేశం, ప్రముఖ దర్శకులు దామెరశంకర్, ప్రముఖ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, డైరెక్టర్ నగునూరి విజయ్ కుమార్ గోదావరి కళా సంఘాల సమైక్య గౌరవ సలహాదారులు కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మ్యాదరి వాసు, డాన్స్ మాస్టర్ బీరుక లక్ష్మణ్,ప్రముఖ మేకబిస్ట్ తిప్ప బత్తిని అంజి,, మటన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి కార్ రాము,చికెన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ముజాహిద్, కూరగాయల మార్కెట్, మటన్ చికెన్ ఫిష్ హోల్ సేల్ మార్కెట్ వ్యాపారులు అసోసియేషన్ నాయకులు, నల్ల రవీందర్ ఆడెపు విటల్ కలవేని సంపత్, ఆడపు చంద్రశేఖర్ చందు మహమ్మద్ ఖలీమ్ ఆర్పి,, సాదిక్, మిట్టపల్లి మొగిలి ,వెంకటేష్ మల్లయ్య పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు



కడప, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: ఎంపీ అవినాష్‌రెడ్డి ఎందుకు భయపడుతు న్నాడు? పోలీసుల విచారణలో పీఏ రాఘవరెడ్డి గుట్టు విప్పేడా? బండారం మొత్తం బయట పెట్టేసినట్టేనా? ఈ కేసులో అవినాష్‌కు చిక్కులు తప్పవా? అవుననే అంటున్నారు ఆ పార్టీ నేతలు.అధికారం లో ఉన్నప్పుడు ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు వైసీపీ నేతలు. నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా వ్యక్తులు ఇలా అందర్నీ వినియోగిం చుకుంది వైసీపీ. దాని ఫలితమే ఇప్పుడు అనుభవిస్తున్నారు. సోషల్ మీడియా కేసులో రేపు ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.రీసెంట్‌గా మంగళవారం మధ్యాహ్నం పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. ఒకానొక దశలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.న్యాయస్థానం రాఘవరెడ్డికి ముందస్తు బెయిల్ తోసిపుచ్చింది. వెంటనే రంగంలోకి దిగేశారు పోలీసులు. సాయంత్రం అయినా రాఘవరెడ్డి పోలీసులు విడుదల చేయక పోవడంతో అరెస్ట్ చేశారని వార్తలు జోరందుకు పార్టీ నేతలు కొందరు వెళ్లారట. పెద్దగా ఎవరితో మాట్లాడటానికి ఇష్టపడలేదని, ఏదో పోగొట్టుకున్నట్లు ఉన్నారని అంటున్నారు. ఈ లెక్కన అవినాష్ కు టెన్షన్ మొదలైందని అంటున్నారు.రాఘవరెడ్డి పోలీసుస్టేషన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత నేరుగా అవినాష్ రెడ్డికి దగ్గరకు వెళ్లాడట. స్టేషన్‌లో జరిగిదంతా పూసగుచ్చి మరీ చెప్పాడని అంటున్నారు. పోలీసులు ప్రశ్నించిన అన్ని విషయాలు చెప్పాడా? అసలు మేటర్ దాచాడా?అన్నదే ఆసక్తికరంగా మారింది.ఈ కేసు ఇంకాస్త లోతుల్లోకి వెళ్దాం. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితలపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో వర్రా రవీందర్‌రెడ్డిని నవంబర్ 11న పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన కడప జైలులో ఉంటున్నాడు. భార్గవరెడ్డి సూచనల మేరకు టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీ నేతలపై అసభ్యకర పోస్టులు పెట్టినట్టు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. రాఘవరెడ్డి నుంచి తనకు కంటెంట్ వచ్చేదని చెప్పాడు. వెంటనే అతడ్ని నిందితుడి గా పేర్కొన్న విషయం తెల్సిందే. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు రాఘవరెడ్డి. కడప న్యాయస్థానం చివరకు హైకోర్టుని ఆశ్రయించినా ఆయనకు ఊరట దక్కలేదు.

నటునిగా, భాగవతార్ గా ఆయనకు మంచి పేరుండేది. ఆయనకు మంచి ప్రతిభ ఉన్నా ఆర్థికంగా మాత్రం వెనుకబడి ఉండేవారు. యేసుదాసు తన ఐదుగురు పిల్లలలో పెద్దవాడు, అతని తరువాత ముగ్గురు తమ్ముళ్ళు, ఒక చెల్లెలు ఉన్నారు. కె జె ఏసుదాసు భారతీయ శాస్త్రీయ సంగీత కళాకారుడు, భారతీయ సినిమా నేపథ్య గాయకుడు. అతను భారతీయ శాస్త్రీయ, భక్తి, సినిమా పాటలు పాడాడు. అతను తన ఐదు దశాబ్దాల కళా జీవితంలో వివిధ భారతీయ భాషలైన మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, బెంగాలీ, ఒరియా భాషలతో పాటు అరబిక్, ఆంగ్లం, లాటిన్, రష్యన్ భాషలలో సుమారు 80వేల పాటలను పాడాడు. అతనిని గాన గంధర్వన్ గా కూడా పిలుస్తారు. అతను అత్యంత బహుముఖ, ఆల్ టైమ్ గ్రేటెస్ట్ ఇండియన్ సింగర్ గా పరిగణించబడ్డాడు. అతను భారతీయ భాషలలో పంజాబీ, అస్సామీ, కొంకణి, కాశ్మీరీ భాషలు తప్ప అన్ని భారతీయ భాషలలో కూడా పాటలు పాడాడు. అతను 1970, 1980 లలో అనేక మలయాళ చలనచిత్ర పాటలను కూడా కూర్చాడు. అతను ఉత్తమ పురుష నేపథ్య గాయకునిగా జాతీయ పురస్కారాలను ఎనిమిది సార్లు, దక్షిణాది పిలిం ఫేర్ పురస్కారాలను ఐదు సార్లు, ఉత్తమ నేపథ్య గాయకునిగా రాష్ట్ర పురస్కారాన్ని నలభై మూడు సార్లు అందుకున్నాడు. రాష్ట్ర పురస్కారాలను అందించే ప్రభుత్వాలలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ



బెంగల్ రాష్ట్రాలు కూడా ఉన్నాయి. అతను 1975లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2002లో పద్మ భూషణ్ పురస్కారాన్ని, 2017లో భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ను కూడా అందుకున్నాడు. అతను ఐదు దశాబ్దాలలో 80,000 పాటలు పాడినందుకు గాను 2011లో సి.ఎన్.ఎన్-ఐ.బి.ఎన్ అత్యుత్తమ సాధన పురస్కారాన్ని అందుకున్నాడు. 2006లో చెన్నైలోని ఎ.వి.ఎం స్టుడియోలో ఒకే రోజు నాలుగు భారతీయ భాషలలో 16 సినిమా పాటలను పాడాడు. దాదాపు 14 భాషల్లో సినిమాలు, ప్రైవేటు ఆల్బంలు, భక్తిరస గీతాలు కలుపుకుని సుమారు లక్షకుపైగా పాటలు పాడిన సింగింగ్ లెజెండ్ ఆయన. శబరిమల ఆలయంలో స్వామివారికి రోజూ పవళింపు సేవ సమయంలో ఈ మహా గాయకుడు పాడిన జోలపాటనే వినిపిస్తారు. స్వామివారి పవళింపు సేవ వేళ పాడే 'హరివరాసనం' పాట ఎంతో గుర్తింపు పొందింది.

# టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి

**తొక్కిసలాట.. ఎవరి పాపం - ఎవరికి శాపం..?**

**స్వామివారి భక్తుల మరణం బాధాకరం..**

**వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి..**

**తిరుమలలో ఏర్పాట్లులో లోపాలు లేకుండా చూడాలి**

**బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్..**

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: తిరుమల స్వామి వారి వైకుంఠ ద్వారా దర్శనం కోసం వచ్చిన భక్తుల తోపులాట, తొక్కిసలాట కారణంగా ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమని.., బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.. స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు వస్తారని ముందుగానే అంచనా ఉన్నప్పటికీ.. టీటీడీ పాలకమం డలి, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది తగదని పేర్కొన్నారు.. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు.. అధికార పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సేవలో తరిస్తూ, సామాన్య భక్తుల మరణాలకు పరోక్షంగా కారణమైన టీటీడీ పాలకమండలి మొత్తం రద్దు చేయాలని.., చైర్మన్ వెంటనే తప్పుకోవాలని ఆర్సీవై డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. "టీటీడీ అధికారులు కానీ, పాలకమండలి కానీ.. ఉత్తుత్తి ప్రచారానికి ఇస్తున్నంత సమయం ఏర్పాట్ల కోసం ఇవ్వలేదు అనిపిస్తుంది. టోకెన్లు జారీ కేంద్రాలు సమా చారం సరిగా లేదు, లక్షలాది భక్తులకు తగిన ఏర్పాట్లు లేవు, భక్తుల భద్రత విషయంలో ఏమరుపాటు తగదు.. ఇంకా దర్శనాలు ఆరంభం కాకుండానే ఈ ఘటన జరగడం దురదృష్టకరం.. మృతుల కుటుంబాలకు టీటీడీ తరపున ఆదుకోవాలి.. వీలైతే వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి.. అలాగే రానున్న రోజుల్లో ఏ ఒక్క ప్రాణము పోకుం డా చూసుకోవాల్సిన బాధ్యత మొత్తం టీటీడీ పాలకమండలి, ప్రభుత్వంపై ఉంది.. దీనిలో ఏమాత్రం అలసత్వం తగదు.. వైకుంఠ ద్వారా దర్శనాలు జరిగినన్ని రోజులు మరింత అప్రమత్తంగా ఉంటూ.. వీఐపి తాకిడి, సేవ తగ్గించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను" అని రామచంద్ర యాదవ్ ప్రకటన జారీ చేశారు...!!

## బిజెపి మండల అధ్యక్షుడిగా జంగిలి రవికుమార్ యాదవ్

మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన జంగిలి రవి కుమార్ యాదవ్ బిజెపి మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు బిజెపి పార్టీని బలపేతను చేయడమే నా లక్ష్యం నా ఎన్నికల సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా కమిటీ నాయకులకు ప్రత్యేకంగా మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులైన సాదినేని శ్రీనివాస్ గారికి, సజ్జల నాగిరెడ్డి , బంటు సైదులు మరియు ముఖ్య నాయకులకి నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే మరి ముఖ్యంగా మిర్యాలగూడ మండలం లోని బూత్ అధ్యక్షులకి, శక్తికేంద్ర ఇన్చార్జిలకి, క్రియాశీల సభ్యులకి, కార్యకర్తలకి, నా తోటి సహోదరులకు పేరుపేరునా నాయొక్క హృదయ పూర్వక ధన్యవాదాలు. ఏ నమ్మకంతో నాకు మిర్యాలగూడ మండల అధ్యక్షులుగా నియమించినారో అంతే నమ్మకంతో నా యొక్క బాధ్యతను నియమనీబద్ధతతో క్రమశిక్షణగా నిర్వర్తిస్తానని ప్రమాణ పూర్వకంగా తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

## వరంగల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివరావు వెల్లడి





వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: జలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలను అందించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు గురువారం వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలంలోని మేడపల్లి ఆరోగ్య కేంద్రాలను సందర్శించి ప్రజలతో కలిసి మాట్లాడారు వైద్యులు పకాలంలో వచ్చి ప్రజలకు సేవలు అందిస్తున్నారా లేదా అని ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ ఆచార్య, డెమో అనిల్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు

# హరీష్ రావుకు పార్టీ బాధ్యతలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఒక స్పష్టత అయితే వచ్చింది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ అరెస్ట్ ఖాయమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఏసీబీ అరెస్ట్ చేస్తే బయటకు బెయిల్ పై వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో కూడా తెలియదు. దీంతో న్యాయనిపుణులతో న్యాయపరమైన అంశాలు మాత్రమే చర్చించిన కేటీఆర్ పార్టీ కార్యక్రమాలను ఎవరు తీసుకెళతారన్న దానిపై కూడా గులాబీ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. నందినగర్ లోని కేటీఆర్ నివాసం నుంచే ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ తో కూడా ఈ విషయాలను చర్చించినట్లు తెలిసింది. కేటీఆర్ అరెస్ట్ తర్వాత ఎవరి నాయకత్వంలో పార్టీ పనిచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు జరిపారు. అయితే కొందరు ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత పేరు చెప్పారని తెలిసింది. అయితే కేసీఆర్ ఇందుకు అంగీకరించలేదని అంటున్నారు. కవితకు పార్టీ పగ్గాలు తాత్కాలికంగానైనా అప్పగించేందుకు కేసీఆర్ సుముఖత వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. హరీశ్ రావు విషయంలోనూ ఆయన అంత సుముఖంగా లేరని చెబుతున్నారు. కవిత, హరీశ్ రావుల పేర్లు కేటీఆర్ జైలుకు వెళ్లిన తర్వాత పార్టీ కార్యక్రమాలను చేపడితే బాగుంటుందన్న సూచనలను కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తోసిపుచ్చినట్లు చెబుతున్నారు. కేటీఆర్ లేని సమయంలో పార్టీ కార్యక్రమాలను ఎవరు పర్యవేక్షించాలన్న దానిపై తాను నిర్ణయం తీసుకుంటానని కేసీఆర్ నేతలకు చెప్పినట్లు తెలిసింది.కానీ నేతలు చెబుతున్న సమాచారం మేరకు కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగుతారని చెబుతున్నారు. మరొకరికి పార్టీ పగ్గాలు అప్పగించడం కంటే తానే బయటకు వచ్చి పార్టీ కార్యక్రమాలకు పిలుపునివ్వడం మంచిదన్న యోచనలో కేసీఆర్ ఉన్నారని అంటున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి కావడంతో తాను ఇకబయటకు రాక తప్పదని కూడా కేసీఆర్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. తానే వచ్చి రాష్ట్ర వ్యాప్త పర్యటన చేసి రాష్ట్రంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ అరెస్ట్ అయిన వెంటనే ఎర్రవెల్లి ఫాం హౌస్ నుంచి కేసీఆర్ బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని, రాష్ట్ర వ్యాప్త పర్యటనకు ముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎండగట్టేందుకు ఆయన రెడీ అవుతున్నట్లు గులాబీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. రిస్క్ తీసుకుంటున్న కేటీఆర్: ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కట్టివేసింది. అరెస్టు నుంచి కల్పించిన రక్షణ కూడా ఎత్తి వేసింది. ఉదయం తీర్పు రాగానే సాయంత్రం అలా కేటీఆర్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన న్యాయపోరాటం ఆయనకు రిస్క్‌గా మారుతుందని.. ధైర్యంగా నిలబడి విచారణ ఎదుర్కొంటే ప్రజల నుంచి సానుభూతి అయినా వస్తుందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఉంది. ఇప్పుడు సుప్రీంలోనూ ఊరట లభించకపోతే అన్ని న్యాయపరమైన అవకాశాలను కోల్పోవడంతో పాటు కేసులో ఏదో ఉందని అందుకే ఆయనకు రిలీఫ్ దక్కలేదని ప్రజల్లో ప్రచారం జరిగే అవకాశం ఉంది. ఫార్ములా ఈ రేసు కేసులో ఎలాంటి అవినీతి లేదని కేటీఆర్ గట్టిగా వాదిస్తున్నారు. ఇందులో పస లేదని లొట్టపీసు కేసు అని హైకోర్టు క్వాష్ పిటిషన్ కొట్టివేసిన తర్వాత కూడా వ్యాఖ్యానించారు. అందుకే ఆయన న్యాయపోరాటానికి మొగ్గు చూపారు. ఈ క్రమంలో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే సుప్రీంకోర్టు వరకూ వెళ్లడం ఎందుకని తప్పు చేయనప్పుడు ఎందుకు అలా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. నిజాయితీ పరుడు అయితే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేస్తోంది. అయితే రాజ్యాంగపరమైన అన్ని అవకాశాలను వినియోగించుకునే హక్కు తనకు ఉందని.. అందుకే సుప్రీంకోర్టుకు పోయామని న్యాయపోరాటం చేస్తున్నామని కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఏసీబీ లేదా ఈడీ ఎలాంటి దూకుడు చర్యలు తీసుకున్నా కేటీఆర్ కు రాజకీయంగా ప్లస్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. అరెస్టులు చేయడం వల్ల రాజకీయంగా ఆయనకు సానుభూతి వస్తుంది తప్ప దాని వల్ల ఉపయోగం ఏమీ ఉండదని ఇప్పటి వరకూ జరిగిన రాజకీయాలతో ఎవరికైనా అర్థం అవుతుందని కాంగ్రెస్ నేతలూ బహిరంగంగానే చెబుతున్నారు. అదే కక్ష సాధింపులు అనే భావన ప్రజలకు రాకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలనూ



వినియోగించుకున్న తర్వాత అరెస్టు చేస్తే కేటీఆర్ తప్పు చేసినందునే న్యాయవ్యవస్థ రిలీఫ్ ఇవ్వలేదన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తుంది. అప్పుడు అరెస్టు చేసినా రియాక్షన్ రాదని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే అరెస్టు చేయకుండా కేటీఆర్ కు అన్ని న్యాయపరమైన అవకాశాలను కల్పిస్తున్నారని భావిస్తున్నారు. పిటిషన్ వేయడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు కానీ రాజకీయంగా ఎలాంటి పరిణామాలు వస్తాయన్నదానిపైనే కేటీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే ఏసీబీ సుప్రీంకోర్టులో కేవియట్ వేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏసీబీ అధికారులు గ్రీన్ కో తో పాటు సబ్సిడరీ కంపెనీల్లో సోదాలు ప్రారంభించారు. ఈ కేసులో ఏ టుగా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కు?మార్, ఏ త్రీగా ఉన్న హెచ్ఎండీఏ మాజీ ఉన్నతాధికారి బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. వారు కూడా విచారణకు హాజరు కాలేదు. తమకు సమయం కావాలని కోరారు. దాంతో వారికీ మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. వారిని ప్రశ్నించిన తర్వాతనే కేటీఆర్ ను ప్రశ్నించాలని ఈడీ అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. విచారణలకు అయితే హాజరవుతారు కానీ.. ఏసీబీ కానీ ఈడీ కానీ సుప్రీంకోర్టులో పిటిషన్ తేలే వరకూ చర్యలు తీసుకోకపోవచ్చన్న వాదన వినిపిస్తోంది.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు యు జి సి అటానమస్ గుర్తింపు

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9: ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి అటానమస్ హోదా లభించింది. ఈ మేరకు గురువారం కళాశాలలో అటానమస్ హోదాకు సంబంధించిన లెటర్ ను ఆవిష్కరించి పిల్లలందరి మధ్యలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా ప్రజలకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య అందించాలని లక్ష్యంతో 2008లో ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ నాక్ బీ ౦౦ గ్రేడ్ సాధించి అటానమస్ గా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చే గుర్తింపబడడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ గుర్తింపునకు కష్టపడిన కళాశాల ఉపాధ్యాయులు, సహకరించిన విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు ఈ కళాశాలలో చేస్తున్నటువంటి విద్యా బోధనను గ్రహించి కార్పొరేట్ కళాశాలకు దీటుగా నాక్ అక్రిడేషన్ అటానమస్ హోదాలను సాధించిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తక్కువ వ్యయంతో ఈ కళాశాలలో విద్యనభ్యసించాలని కోరారు. కార్పొరేటర్ కళాశాలకు దీటుగా పెద్దపల్లి జిల్లాలో అటానమస్ హోదా ప్రథమంగా సాధించిన ఏకైక కళాశాల ప్రింట్ ఇంజనీరింగ్ కళాశాల అని అన్నారు. అత్యున్నత విలువలతో విద్యార్థినీ విద్యార్థులను విలువలతో కూడిన విద్యను అందించి ప్రయోజకులుగా తయారు చేయడమే ఏకైక లక్ష్యంగా తమ కళాశాల అధ్యాపక బృందము శ్రమిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మణి గణేష్ అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్ ఏవో సురేష్ , చొప్పరీ వంశీ , రాజీ రెడ్డి, హెచ్ ఓ డి లు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





చదువు, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కోసం విదేశాలకు వెళ్లాలనేది చాలామంది రంగుల కల. అక్కడికి వెళ్తే తమ జీవితాల్లో వెలుగు నిండుతుందని సంపాదన బాగా ఉంటుందని, మంచి జీతాన్ని, జీవితాన్ని అనుభవించొచ్చుననే ఆశతో ఎక్కువమంది విదేశాలకు వెళ్లాలనుకుంటారు. అలాంటివారు ముందుగానే తగిన సమాచారం తెలుసుకోవాలి.

ప్రపంచంలోని పలు దేశాలు ఇప్పుడు తమ దేశంలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర దేశాల వారిని ఆహ్వానిస్తున్నాయి. అక్కడి ప్రభుత్వాలు చదువుకునేందుకు కొన్ని రాయితీలు, చదువు పూర్తయిన తర్వాత తమ దేశంలో ఉద్యోగాలు చేసుకోవటానికి అవకాశాలు కల్పిస్తుండటంతో మన దేశం నుంచి లక్షలాది మంది విద్యార్థినీ విద్యార్థులు వెళ్తున్నారు. కొందరు అక్కడే స్థిరపడుతున్నారు కూడా. గతంతో పోలిస్తే నేడు మారుమూల ప్రాంతాల నుంచి కూడా 10 నుండి 15 మంది వరకూ విదేశాలకు వెళ్లిన వారు ఉంటున్నారు.

జీవనోపాధి కోసం: భవన నిర్మాణ రంగం, క్లీనింగ్, డ్రైవర్లుగా, సెక్యూరిటీ తదితర విభాగాల్లో పనిచేసేందుకు చాలామంది గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. మహిళలైతే ఇళ్లల్లో పనులు చేసేందుకు వెళ్తున్నారు. విదేశాలకు వెళ్లిన వారు కారణాలు ఏమైనా అక్కడ పడే ఇబ్బందులు అనేకం ఉంటున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు స్వదేశానికి తిరిగి రావాలంటే నానా యాతనలు పడుతున్నారు. అన్ని ధృవీకరణ పత్రాలు, వీసా, పాస్‌పోర్టు వంటివి ఉంటే ఇబ్బందులు ఉండవు. కానీ విదేశాలకు పంపుతామని కొందరు డూప్లికేట్ పత్రాలు సృష్టించటం, అక్రమ పద్ధతుల్లో పంపిస్తుండటంతో అక్కడికి వెళ్లిన వారు ఆ తర్వాత ఇబ్బందులు పడుతున్నారు.

అక్రమార్కులతో జాగ్రత్త: 'ఎంత ఖర్చయినా ఫర్వాలేదు.. విదేశాలకు వెళ్తే సంపాదించుకుని అప్పులు తీర్చుకోవచ్చు, పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు ఉంటుందని, ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశతో వెళ్తున్నారు. అలాంటి వారి ఆశలను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు మోసగిస్తుంటారు. చదువు, ఉద్యోగం పేరుతో విదేశాలకు చాలా తక్కువ డబ్బుతో పంపిస్తామని కొందరు ఏజెంట్లు నమ్మి ముందే డబ్బులు తీసుకుంటారు. ఆ తర్వాత వీసా, పాస్‌పోర్టులు ఏర్పాటు చేయకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల అధీకృత ఏజెంట్లు, కన్సల్టెంట్ల ద్వారానే విదేశాలకు వెళ్లటం చాలా ఉత్తమం. సక్రమంగా వలస వెళ్ళని వారు జైలు పాలవ్వడం, జరిమానాలు కట్టాల్సి రావడం జరుగుతుంది. ఎలాగోలా విదేశాలకు వెళ్లాలనే ఆలోచన సరైంది కాదు.

విదేశాలకు వెళ్లాలనుకునే వారు అధీకృత ఏజెంట్లు, కన్సల్టెంట్ల ద్వారానే వెళ్ళాలి. ఆ కంపెనీ వివరాలు పూర్తిగా తెలుసుకుని వీసా వచ్చాక మాత్రమే వెళ్ళాలి. ప్రతిదాన్ని ఒకటికి రెండుసార్లు ఆలోచించటం మంచిది.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం: ఆకర్షణీయమైన హామీలతో కూడిన బ్రోచర్లను కొందరు ఆన్‌లైన్ మోసగాళ్లు సోషల్ మీడియాలో పెడుతున్నారు. యువత అవి చూసి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటున్నారు. వీరి సమాచారాన్ని సేకరించిన ఆన్‌లైన్ మోసగాళ్ళు వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఆన్‌లైన్ మోసాలు, సైబర్‌క్రైంలకు పాల్పడే ముఠాలు కూడా పెద్దఎత్తున సైట్లలో పొంచివున్నాయి. అందువల్ల విదేశాలకు వెళ్లే వారికి అక్కడి విధివిధానాలపై అవగాహన చాలా ముఖ్యం. ఉన్నత చదువులు చదివి పై చదువుల కోసం వెళ్లే వారికి పెద్దగా ఇబ్బందులు ఉండవు. స్థానికంగా పరిశ్రమల్లో పనిచేసి, ఆ అనుభవంతో కంపెనీ సాయంతోనూ విదేశాలకు వెళ్లే వారికి అంతగా ఇబ్బంది ఉండకపోవచ్చు. కన్సల్టెన్సీల ద్వారా విదేశాల్లో ఉద్యోగంలో స్థిరపడాలనుకునే వారికి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ధ్రువపత్రాల సాయంతో విదేశాలకు పంపాలని చూస్తుంటాయి. అభ్యర్థులు కూడా తమ పని సులువుగా అవుతుందనే ఆశతో వారికి సహకరిస్తుంటారు. విదేశాల్లోని అధికారులు గుర్తిస్తే చాలా చిక్కుల్లో పడతారు. అందువల్ల నకిలీ ధ్రువపత్రాలతో వెళ్తే ఎప్పటికైనా ప్రమాదకరమే అనేది తెలుసుకోవాలి.

ప్రపంచ వ్యాప్తంగా మన భారతీయులు: మన భారతీయులు ప్రపంచమంతా విస్తరించివున్నారు. ఐక్య రాజ్యసమితి లెక్కల ప్రకారం ప్రపంచంలో ఇప్పటివరకూ అత్యధికంగా వలస వెళ్లిన వారు భారతీయులే. భారత్ తర్వాత మెక్సికో, రష్యా, చైనా, సిరియా ఉన్నాయి. భారతీయ విదేశాంగ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం 2020 విదేశాల్లోని ప్రవాస భారతీయులు, భారతీయ మూలాలున్న వారు 3.2 కోట్లు. ఇందులో భారతీయ పౌరసత్వం ఉన్న వారు సుమారు 1.4 కోట్లు, భారతీయ సంతతివారు 1.8 కోట్లు. అమెరికాలో ఎక్కువగా మనవారు 45 లక్షల మంది వరకూ ఉన్నారు. ప్రవాస భారతీయులు ఉన్న దేశాల్లో యూఎఇ, సౌదీ అరేబియా, అమెరికా, కువైట్, ఖతార్, ఒమన్, నేపాల్, మలేషియా,యూకే తదితర దేశాలు ఉన్నాయి. ఆ తర్వాత మారిషస్‌లో ఉన్నారు. మినీ ఇండియాగా చెప్పుకునే ప్రాంతాల్లో లండన్ సౌతాల్, మలేషియా రాజధాని కౌలాలంపూర్ బ్రిక్‌ఫీల్డ్స్, అమెరికా షికాగో నగరంలోని డెవాన్ ఎవెన్యూ, సింగపూర్, ప్యారిస్‌లోని రూదుఫాబో తదితర ప్రాంతాలను మినీ ఇండియాగా చెబుతుంటారు.

ఇవి పాటించటం మేలు: అవకాశాలు మళ్లీ రావంటూ ఏజెన్సీలు తొందరపెట్టినా, ఒప్పించే ప్రయత్నం చేసినా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఎంచుకున్న సంస్థ హిస్టరీ, ఇతర వివరాలు తెలుసుకోవాలి.

వెళ్లాలనుకుంటున్న దేశం, అక్కడ జాబ్ ఆఫర్ చేస్తున్న కంపెనీ పూర్తి వివరాలు, జీతం ధృవీకరించుకోవాలి. ప్రతి విషయంలోనూ ఇచ్చిన సమాచారం వాస్తవమా? కాదా? బేరీజు చేసుకోవాలి. 'చాలామంది వెళ్తున్నారు' అనే భ్రమలో వెళ్లేందుకు సిద్ధపడితే ప్రమాదాల్లో పడతారు. బ్యాక్‌లాగ్స్ పూర్తిచేయలేక, పట్టా చేతిలో లేనివారు, త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో వెళ్ళడానికి ప్రయత్నం చేస్తే అక్రమార్కుల బారిన పడి ఇబ్బందులు పడతారు. ఎవ్వరినీ గుడ్డిగా నమ్మొద్దు. ప్రాసెసింగ్ ఫీజు పేరుతో డబ్బులు అడగ్గానే ఇవ్వొద్దు.

పారిపోయారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆడిపిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న నగదు సైతం తీసుకుని మోసం చేశారని కన్నీరుమున్నీరవుతున్నారు. కోట మండల కేంద్రంలో గత నెలరోజుల ముందు ఆర్‌ఆర్ ట్రేడర్స్ ఉ ఆర్డర్స్ సప్లయర్స్ పేరుతో రెండు దుకాణాలను అద్దెకు తీసుకుంది. పదిమంది ఎంప్లాయిస్‌తో గృహ అవసరాలకు అవసరమయ్యే వస్తువులన్నిటిని డిస్ ప్లేలో పెట్టి మార్కెట్ రేటుకంటే సగం రేటుకే వస్తుందంటూ జనాలను నమ్మించింది. మొదట కట్టిన వారికి 10 నుంచి 20 రోజుల్లో వస్తువులు ఇచ్చి నమ్మించారు. తక్కువ సమయంలోనే వస్తువులు ఇవ్వడంతో ఆ నోట ఈ నోట భారీ స్థాయిలో పబ్లిసిటీ పెరిగింది. అధిక జనాలు లక్షల రూపాయలు కట్టడంతో ఒక్కసారిగా సుమారు కోటి రూపాయల పైన నగదుతో రాత్రికి రాత్రే ఖాళీ చేసి వెల్లిపోయారు. షాపుల్లో పనిచేయడానికి స్థానికంగా పెట్టుకున్న ఎంప్లాయిస్ వారికి ఫోన్లు చేసి వారి ఇళ్ల దగ్గరకు వెళితే వారు కనిపించకపోవడంతో విషయాన్ని బాధితులకు చేరవేశారు. విషయం తెలుసుకున్న బాధితులు భారీ స్థాయిలో దుకాణాల వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## నేటి నుంచి టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

### – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు నేటి నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ని ష్ణాతులైన బోధకులచే తరగతులను నిర్వహించడం జరుగుతుందని , అలాగే టాస్క్ కేంద్రంతో ఒప్పందం కుదుర్చుకున్న బహుళజాతి సంస్థలలో ఉద్యోగ అవకాశాలను కూడా ఇప్పించడం కోసం జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, జనవరి 10 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని, అదేవిధంగా తరగతులు జనవరి 20 నుంచి ప్రారంభమవుతాయని ,ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని కలెక్టర్ పేర్కొన్నారు.

# జిడిపి పతనం




కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ గురించి ఒకవైపు ఊదరగొడుతూ, దేశ ప్రజలను భ్రమల్లో ముంచే ప్రయత్నం చేస్తుండగా మరోవైపు దానికి భిన్నమైన వాస్తవ దృశ్యాలు ఒక్కొక్కటిగా ఆవిష్కృతమౌతున్నాయి. నిరుద్యోగం, అధిక ధరలు, ద్రవ్యోల్బణం, పాతాళానికి రూపాయి వంటి అంశాల తరువాత ఇప్పుడు స్థూల దేశీయోత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్టు-జిడిపి) చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25)లో జిడిపి 6.4 శాతానికి పరిమితం కానుందని అంచనా వేస్తూ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్‌ఎస్‌ఓ) తాజాగా విడుదల చేసిన గణాంకాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ అంచనాలు నిజమైతే ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా విజృంభణ తరువాత గడిచిన నాలుగేళ్ల కాలంలో అతి తక్కువ పెరుగుదల అంచనా ఇదే రానున్న ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి సన్నద్ధమౌతున్న వేళ ఈ తాజా అంచనాలు విడుదల కావడం గమనార్హం. నిజానికి గతంలోనే జిడిపి పతనానికి సంబంధించిన సంకేతాలు వెలువడ్డాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) 6.7 శాతం జిడిపి వృద్ధి మాత్రమే నమోదైంది. గత ఏడాది అదే సమయానికి జిడిపి 8.2 శాతంగా ఉండటం గమనార్హం. గత సంవత్సరం అన్ని త్రైమాసికాల్లోనూ సగటున 8 శాతం జిడిపి వృద్ధి నమోదు కావడంతో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 7.2 శాతం జిడిపి సాధించవచ్చని ఆర్‌బిఐ తొలుత అంచనా వేసింది. ఆ తరువాత దానిని సవరించి 7.1 శాతం వృద్ధి ఖాయమని పేర్కొంది. అయితే, తొలి త్రైమాసికంలో ఆ అంచనాను అందుకోలేదు. ఇక రెండవ త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్)లో వృద్ధి రేటు ఏకంగా 5.4 శాతానికి పడిపోయింది. ఇది రెండేళ్లలో కనిష్టం! మూడవ త్రైమాసికంలో రెండవ త్రైమాసికంతో పోలిస్తే కొంత పుంజుకున్నట్టు కనిపించినప్పటికీ తొలుత వేసిన అంచనాలతో పోలిస్తే దిగదుడుపే! మరోవైపు స్థూల విలువ జోడింపు (గ్రాస్ వాల్యూ యాడెడ్-జివిఎ) గణాంకాలు కూడా తగ్గుదలనే చూపుతున్నాయి. జివిఎ 8.3 శాతం నుండి 6.8 శాతానికి పడిపోయింది. తొమ్మిది నెలల పాటు వరుసగా ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న ఈ దిగజారుడును నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. మొదటి త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ మందగమనానికి ఎన్నికల కోడ్ కారణమని ప్రధానమంత్రితో పాటు ఆయన వందిమాగధులు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పుడు వృద్ధి రేటు నేల చూపులు చూస్తోందని స్పష్టమౌతోంది. ఫిబ్రవరి ఒకటవ తేదీన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలను పార్లమెంటులో ప్రవేశ పెట్టనున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ ఆర్థిక పతనానికి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఏమని సంజాయిషి ఇస్తుందో వేచి చూడాల్సిందే! అదాని, అంబాని వంటి కొద్దిమంది కార్పొరేట్లకు మేలు చేసే నయా ఉదారవాద ఆర్థిక విధానాలే ఈ పరిస్థితికి కారణం. ఈ కారణంగానే ప్రజల మధ్య అంతరాలు పెరుగుతున్నాయన్న సత్యాన్ని గుర్తించడానికి మోడీ ప్రభుత్వం నిరాకరిస్తోంది. దేశంలో పెరుగుతున్న పేదరికాన్ని, అకలి కేకలను, నిరుద్యోగం, ఉపాధి రహిత పరిస్థితులను అనేక జాతీయ, అంతర్జాతీయ నివేదికలు ఎత్తి చూపినా కేంద్ర సర్కారులో చలనం ఉండటం లేదు. ప్రభుత్వ ఖర్చును, ముఖ్యంగా పేదల కోసం చేసే ఖర్చును భారీగా పెంచాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎందరో నిపుణులు, ఆర్థిక వేత్తలు చేసిన సూచనలను ఉద్దేశపూర్వకంగానే పెడచెవిన పెడుతున్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు నిధుల దిగ్గోతే దీనికి నిదర్శనం. కనీస మద్దతు ధర చట్టం కోసం ఏళ్ల తరబడి రైతాంగం చేస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. రూపాయి విలువ పతనం కారణంగా ఎరువుల ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రజల జీవన ప్రమాణాల్లో పెరుగుతున్న అంతరాలే మోడీ ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనం!

# జగన్ ఎఫెక్ట్... మై హోమ్ లీజులు రద్దు

**అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** తనకు మీడియా సపోర్ట్ లేదంటూనే.. గత ఐదేళ్లుగా పాలన చేశారు జగన్. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం నుంచి చాలా రకాల ప్రయోజనాలు పొందింది ప్రధాన మీడియా. ఏపీ ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా గత ప్రభుత్వం అడ్డగోలుగా ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఏపీవ్యాప్తంగా ఉన్న లైమ్ స్టోన్ లీజుల విషయంలో పున సమీక్షిస్తోంది. అందులో భాగం గా మైహోమ్ గ్రూపునకు ఇచ్చినఅనుమతులురద్దుచేయాలని భావిస్తోం ది. వైసిపి ప్రభుత్వం అనంతపురం తో పాటు చాలాచోట్ల లైమ్ స్టోన్ లీజులను 50 ఏళ్ల వరకు మై హోమ్ గ్రూపునకు కేటాయిం చింది. వీటిని రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇది సంచలన అంశంగా మారింది.మై హోమ్ గ్రూపునకు చెందినదే టీవీ 9. గత ఐదేళ్లుగా వైసీపీకి అనుకూలంగా వ్యవహరించింది ఈ మీడియా. మై హోమ్ గ్రూప్ చైర్మన్ రామేశ్వర రావు, ఆయన కుమారుడు టీవీ9 మీడియాను వైసీపీకి అప్పగించి నట్లు విమర్శ ఉంది. దాని ప్రతిఫలంగా రాష్ట్రవ్యాప్తంగా అడ్డగోలు లీజులు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా టీవీ9 తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేసుకుంది. చంద్రబాబుతో పాటు లోకేష్ కు వ్యతిరేకంగా కథనాలు వండి వార్చింది. ఒకానొక దశలో వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడింది. కానీ యాజమాన్యం ఎటువంటి చర్యలకు దిగలేదు. అయితే నాడు వైసిపికి టీవీ9 మీడి యాను అప్పగించడమే అందుకు కారణం.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మై హోమ్ గ్రూపునకు కేటాయించిన లీజులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే గ్రూప్ చైర్మన్ రామేశ్వరం తో పాటు ఆయన కుమారుడు చంద్రబాబు ను కలిశారు. లీజులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అయితే దీనిపై చంద్రబాబు నుంచి ఎటువంటి స్పందన రాలేనట్లు సమా చారం. గతం మాదిరిగా చంద్రబాబు ఉదాసీనంగా వ్యవహరించే అవకాశం లేదు. ఈ విషయంలో పార్టీ యువనాయకత్వం ఆలోచన మరోలా ఉంది. ఇటువంటి వారి విషయంలో ఎంతవరకైనా ముందుకెళ్లాలని యువ నాయకత్వం భావిస్తోంది. అందుకే గనుల లీజు విషయంలో మై హోమ్ గ్రూపునకు డోర్ క్లోజ్ అయినట్లు సమాచారం. మరి టీవీ9 ద్వారా ఏపీ ప్రభుత్వంపై అదే దూకుడుతో ముందుకు వెళ్తారా? వెనక్కి తగ్గుతారా అన్నది చూడాలి.

# టిటిడి నిర్లక్ష్యమే కొంప ముంచింది

### మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి

### మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ డిమాండ్



**తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో టీటీడీ విజిలెన్స్, పోలీసుల వైఫల్యమే కారణమని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు . తిరుమలలో వైకుంట ద్వార దర్శనం సందర్భంగా తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోగా 48 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఆయన గురువారం తిరుపతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వేలాది మంది భక్తులు టోకెన్ల కోసం కేంద్రాలకు రాగా కొద్ది మంది మాత్రమే అక్కడ పోలీసులు ఉండడంతో భక్తులను నియంత్రించలేకపోయారని ఆరోపించారు. వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లపై నెలరోజులుగా రోజుకో సమీక్షను నిర్వహించి చివరకు చేతులెత్తేయడంతో ఘటన జరిగిందని విమర్శించారు. పనిచేసేవారు తక్కువై, పర్యవేక్షించే వారు ఎక్కువయ్యారని పేర్కొన్నారు. చంద్రబాబుకు ఆర్భాటం ఎక్కువ, ఆచరణ తక్కువ ఉంటుందని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ సమర్ధవంతంగా పనిచేసిందని గుర్తు చేశారు. భక్తులకు మేలైన నిర్ణయాలే తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు టీటీడీని రాజకీయ క్రీడా మైదానంగా మార్చివేశారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ తప్పిదమేనని అన్నారు. మృతుల కుటుంబాలకు రూ. కోటి, క్షతగాత్రులకు రూ. 20 లక్షల పరిహారాని చెల్లించాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని రక్షిస్తామన్న పవన్‌కల్యాణ్ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.




**మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** గ్రామంలోని వైకుంత దామం ప్రాంగణం శుభ్రం చేసి సరైన రోడ్డు సౌకర్యం కల్పించాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కె సతీష్ కుమార్ ఆదేశించారు. మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామపంచాయతీని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కె సతీష్ కుమార్ గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేశారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని ఎస్ డబ్ల్యూ ఎం షెడ్ లో సెగ్రిగేషన్ ప్రక్రియ నిరంతరం జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు. ప్లాస్టిక్ లేదా డ్రైవ్ వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయలన్నారు. ఇంటి పన్ను వసూలు జనవరి 15 లోపు మిగిలిన 5 శాతం ట్యాక్స్ పూర్తి చేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగా ఆదేశించినారు. ఓవర్ హెడ్ ట్యాంకుల్లో 1,11,21 తేదీలలో క్లీనింగ్ , ప్రతి రోజూ క్లోరినేషన్ చేయించడం జరగాలని ఆదేశించారు. ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినచో తగు చర్యలు తీసుకుంటా మన్నారు. వీరి వెంట మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి, ఏపీఓ సదానందం, పంచాయతీ కార్యదర్శి పవన్ లు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. కోర్టు ఆదేశాలను సైతం అమలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వ శాఖలు పనిచేస్తున్నాయన్న విమర్శలు విన్పిస్తున్నాయి. వెంగళరావు కాలనీ సమీపంలో వందల ఎకరాల ఫారెస్టు భూమిని కేటీపీఎస్ ఉద్యోగులకు అక్రమ మార్గంలో పట్టాలు చేశారని సమాచారం. రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం పాల్వంచ పట్టణంలోని సర్వే నంబర్ 444లో మొత్తం విస్తీర్ణం 853.39 ఎకరాలుంటే, అందులో 387 .25 ఎకరాలు నిరుపేదలకు అసైన్ చేశారు. 16 ఎకరాలు ఆక్రమార్కుల చేతిలో ఉంది. సర్వేనం 817లో 2,361.37 ఎకరాల్లో 128 .07 ఎకరాలను నిరుపేదలకు పంపిణీచేశారు. 1,790 ఎకరాలు ఫారెస్టు భూమి, 85.14 ఎకరాలు ఆక్రమణలో ఉంది. సర్వే నం 999లోనూ 4,169.29 ఎకరాలకు 863.23 ఎకరాలను అసైన్ చేశారు. 1,153 ఎకరాలు ఫారెస్టు భూమి కాగా 327.38 ఎకరాలు ఆక్రణకు గురైనట్టు రెవెన్యూ అధికారులే నివేదిక ఇవ్వడం గమనార్హం. తాజాగా 444 సర్వే నంబర్ భూమిలో ఎక్కడో శేఖరంబంజర్ వద్ద ఉన్న 431 సర్వే నంబర్ డాక్యుమెంట్స్ చూపి అధికారులను తప్పుదోవ పట్టిస్తూ సుమారు పదెకరాల ప్రభుత్వ భూమిలో ఓ భూబకాసురుడు ఏకంగా వెంచర్ వేస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.



హెచ్‌పీ గ్యాస్ గోదాం, ఆఫీస్‌కు భూమి అవసరం ఉందని గత నాలుగేళ్లుగా అర్జీలు పెడుతున్నా.. వారికి రెవెన్యూ అధికారులు భూమి చూపలేక పోతున్నారు. లొంగిపోయిన భూమి ఇవ్వాలన్నా, నిరుపేదలకు ఇంటిస్థలం కావాలన్నా, ప్రభుత్వ అవసరాలకు భూమి అవసరం ఉన్నా పాల్వంచ పట్టణంలో సెంటు భూమి లేదని అధికారులు చెప్తున్నారు. రియల్ ఎస్టేట్ కు, అక్రమ కట్టడాలకు మాత్రం భూమి ఎక్కడి నుంచి వస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ అధికారుల తీరుపై పలుమార్లు హెచ్చరికలు జారీచేసినా వారిలో ఎలాంటి మార్పు రాకపోవడం దారుణం. ఇకనైనా మంత్రి కల్పించుకొని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వాసులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై అప్పటి కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ ఉక్కుపాదం మోపారు. స్థానిక కేఎస్‌ఎం పెట్రోల్ బంకు నుంచి కలెక్టరేట్ వరకు రోడ్డుకు ఆనుకొని ఉన్న భూమి సర్వే నం 444/1 గా గుర్తించి ఎలాంటి నిర్మాణాలు చేయరాదని ఆదేశాలు జారీచేశారు. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో నిర్మాణలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదు. మరోవైపు నవభారత్ 444 సర్వే నంబర్‌లో సీలింగ్ భూముల్లో తప్పుడు సర్వే నంబర్లతో దొడ్డిదారిన వెంచర్ల వేసి స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నా పట్టించుకొనే నాథుడే లేడు. ఇవి కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో జరుగుతున్న అక్రమాలు. ఇక పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో పాల్వంచ మున్సిపాల్టీ నంబర్ చూపి తప్పుడు డాక్యుమెంట్స్‌తో ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా హెచ్ కన్వెన్షన్ నిర్మిచడమే కాకుండా ప్రభుత్వ భూమని ఆక్రమించి దర్జాగా మెటల్ రోడ్డు నిర్మించినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పాల్వంచ పట్టణ పరిధిలోని గుడిపాడు మోక్షవెంకటేశ్వరస్వామి భూములు ఆక్రమణకు గురైనట్టు అనుమానించి సర్వే చేయాలని ఎండోమెంట్ అధికారులు రెవెన్యూ శాఖను కోరి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదు

# తొక్కిసలాట క్షతగాత్రులకు ఇవో పరామర్శ

## ఘటనప విచారణ జరుగుతోందని వెల్లడి



**తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడి పద్మావతి మెడికల్ కళాశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను టీటీడీ ఈవో శ్యామలారావు గురువారం ఉదయం పరామర్శించారు. క్షతగాత్రుల పరిస్తితిపై వైద్యుల బృందంతో ఈవో ఆరా తీశారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ... తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందారని.. దాదాపు 41 మంది గాయపడ్డారన్నారు. వారిలో ఇప్పటికే 21 మందిని డిశ్చార్జ్ చేశారని తెలిపారు. ఘటనకు కారణం ఏంటనేది విచారిస్తున్నామని తెలిపారు. డీఎస్పీ గేట్లు తెరవడం వల్లే ఘటన జరిగినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. పూర్తి వివరాలు విచారణలో తెలియాల్సి ఉందని అన్నారు. బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. భక్తుల ఆరోగ్యం పరిస్థితిని స్విమ్స్ సూపరింటెండెంట్ రవికుమార్ వివరించారు. అందరికీ చికిత్స అందిస్తున్నామని.. ఈ రోజు సాయంత్రానికి చాలా మందిని డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు. ముగ్గురు మాత్రం మరో రెండు మూడు రోజుల పాటు అబ్జర్వేషన్‌లో ఉండాల్సి ఉంటుందని సూపరింటెండెంట్ రవికుమార్ పేర్కొన్నారు. వైకుంఠ ఏకాదాశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాల కోసం ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్ల వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కౌంటర్ కేంద్రాల వద్ద అర్ధరాత్రి తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వారిలో ఐదుగురు మహిళలే ఉన్నారు. బుధవారం రాత్రి గేట్లు తెరవగా భక్తులు ఒక్కసారిగా దూసుకొచ్చారు. దీంతో మూడు కౌంటర్ కేంద్రాల వద్ద తొక్కిసలాట చోటు చేసుకుంది. తొక్కిసలాటలో ఆరుగులు భక్తులు మృత్యువాత పడగా.. అనేక మంది గాయపడ్డారు. వెంటనే వారిని రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు. తొక్కిసలాటలో ఊపరాడక అనేక మంది మహిళలు అల్లాడిపోయారు.

# ఒక్కో సినిమాకు ఒక్కో తీరా..?

## గేమ్ ఛేంజర్‌కు ఎందుకు అదనపు షోలు

## సీఎం రేవంత్‌పై ఫైర్ అయిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణి మరోసారి నిరూపితమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. గేమ్ ఛేంజర్ సినిమాకు ఎందుకు అదనపు షోలు..? టికెట్ రేట్ల పెంపు ఎందుకు..? అని దేశపతి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. గేమ్ ఛేంజర్ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు, అదనపు షోలకు అనుమతిస్తూ జారీ చేసిన జీవోతో రేవంత్ రెడ్డిది రెండు నాల్కల ధోరణి అని అర్థమైపోయింది. టికెట్ల పెంపుదల ఉండదు అని అసెంబ్లీ సాక్షిగా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఆయన ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు. ఈ జీవోపై వివరణ ఇవ్వాలి. గేమ్ ఛేంజర్ సినిమా వచ్చేసరికి రేట్ల పెంపుదలకు అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకమైన ప్రివిలేజ్ ఎందుకు..? ఇక నుంచి బెనిఫిట్ షోలు, అదనపు షోలు ఉండవని సీఎం నెల రోజుల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు ప్రివిలేజ్ ఇస్తున్నారు అని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. నిజానికి దిల్ రాజు అనే వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడు కూడా కలిసి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా తెలంగాణకు అండగా నిలబడలేదు. సంక్రాంతికి వస్తున్నాం ఫంక్షన్‌లో తెలంగాణ కల్చర్‌ను దిల్ రాజు అవమానించాడు. ఆయనకు ఆంధ్రాలోనే సినిమాలకు వైబ్ ఉంటుందట. తెలంగాణలో వైబ్ ఉండదట. అయితే తెలంగాణలో సినిమాలు మానుకో దిల్ రాజు. కల్లు, మాంసం దుకాణాలు పెట్టుకో.. ఇక్కడ వైబ్ ఉంటుంది. నీకు కావాల్సింది వైబ్ కదా. ఇక్కడి సినిమాలకు వైబ్ ఉండదని అంటున్నవ్ కదా.. అని దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. సినిమా టికెట్ రేట్లు పెంచమన్న రేవంత్ రెడ్డి పూటకోమాట మార్చుతున్నాడు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి టికెట్ రేట్ల పెంపుదల ఉండదని ప్రకటించారు. మరి దీనిపై సమాధానం చెప్పాలి. సినిమాలు విడుదలైతే టికెట్ రేట్లు పెంచి పేద ప్రజల జేబులు లూటీ చేయొద్దన్నాడు రేవంత్ రెడ్డి. మరి గేమ్ ఛేంజర్‌కు ఎందుకు పెంచాల్సిన అవసరం వచ్చింది. నిజాయితీ లేని ముఖ్యమంత్రి, మంత్రులు ఉండటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# గోదావరి జలాలతో సస్యశ్యామలం



**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**రాబోయే ఖరీఫ్ పంట నుంచి పంటల భీమా పథకం అమలు**
**తల్లాడ మండలం నూతనకల్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘు కార్యాలయ భవనం,**
**గోదాంను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయబోతున్నామని, ఆ దిశగా సీతారామ ఎత్తిపోతల పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘు కార్యాలయ భవనం, గోదాంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తల్లాడ మండలంతో తనకు చాలా రోజులుగా అనుబంధం ఉందని తెలిపారు. రైతు ప్రాధాన్యతగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సాగర్ పై లిఫ్టు పెట్టి చివరి భూముల వరకు సాగునీరు తీసుకుని వచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని, తన చిరకాల కోరిక అయిన గోదావరి జలాలు కూడా రైతుల పొలాలకు త్వరలో రాబోతున్నాయని మంత్రి తెలిపారు. గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు రావాలని తాను ఆకాంక్షించానని, కృష్ణా జలాలు రాని పరిస్థితుల్లో కూడా గోదావరి నీటితో ఖమ్మం జిల్లాలో సాగునీరు అందాలని, ఈ ప్రాంతం పచ్చగా ఉండాలని ఆలోచించి ఎత్తిపోతల ద్వారా ఖమ్మం జిల్లాకు గోదావరిని తీసుకు వస్తున్నామని, ఇటీవలే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని అన్నారు. రాబోయే సంవత్సరంలో కృష్ణ జలాలు రావడం ఆలస్యమైనప్పటికీ, గోదావరి నీటితో రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో సాగునీటికి సంపూర్ణ భరోసా అందించేలా సీతారామ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే సంవత్సరానికి సత్తుపల్లి, వైరా నియోజక వర్గాలకు గోదావరి జలాలు చేరుతాయని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ మొదటి సంవత్సరంలో రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులు ఖాతాలలో జమ చేశామని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రుణాలు తీసుకుని మాఫీ కానీ అర్హులైన రైతులు ఉంటే వివరాలు అందించాలని, వాటికి కూడా రుణమాఫీ చేస్తామని అన్నారు. రైతును ఆదుకోవాలనే ఉద్దేశంతో 12 వేల రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని, రాబోయే రోజులలో మంచి పంటలు పండి రాష్ట్ర ఆదాయం పెరిగితే రైతులకు ఇచ్చిన మాటను నిలుపుకుంటామని అన్నారు. వివిధ కారణాలతో రైతు మరణిస్తే ఆ కుటుంబానికి వారం రోజులలో 5 లక్షలు చేరే విధంగా రైతు బీమా పథకాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. రాబోయే ఖరీఫ్ పంట నుంచి ప్రతి పంటకు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దిగుమతి తగ్గితే, పంట రాని పక్షంలో ఆ లోటును రైతుకు బీమా కంపెనీల ద్వారా భర్తీ చేసే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, జాజి, వక్క వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అవసరమైన మౌళిక వసతులు, గోదాం, పనిముట్లు, తదితరఅందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, పరిపాలన పరంగా రైతులకు వెసలుబాటు ఉండే విధంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే పరమావధిగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ పని చేస్తున్నదని, 2 లక్షల వరకు రైతుల రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులకు త్వరలో వస్తాయని, వరి పంటకు మద్దతు ధరతో పాటు, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ రైతులకు అందడం పట్ల చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లి పరిధిలో యాతాలకుంట వద్ద టన్నెల్ నిర్మాణం ఆగిపోయిందని, ఈ ప్రాజెక్టుపై మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పనులు పున ప్రారంభించారని అన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రత్యామ్నాయ కాలువ నిర్మించారని తెలిపారు. మలేషియా నుంచి పామాయిల్ సాగు ఆధునిక పద్ధతులను పరిశీలించి ఇక్కడ మన రైతులచే అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, పిఏసీఎస్ గంగదేవిపాడు చైర్మన్ తూము వీరభద్రరావు, డైరెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గా నిర్మించిన చెరువు కట్ట లీక్

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9 :** మండల పరిధిలో గల చౌటపల్లి గ్రామం ఊట చెర్వు కట్ట గత సంవత్సరం ఆగస్టు నెలలో భారీ వర్షాలకు తెగిన విషయం అందరికి తెలిసినదే ఈ చెరువు కట్టను స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిసహకారం తో చెరువు క్రింద ఆయకట్టు రైతులు పొలాలు నెలమట్టం కావడం తో రైతుల బాధను అర్థం చేసుకొని సదరు కాంట్రాక్టు కు అప్పగించిగా కాంట్రాక్టర్ 4 నెలల పాటు కట్టను నిర్మించడం జరిగింది ప్రస్తుతం ఇట్టి చెర్వు కట్ట లీకు కావడంతో చెర్వు క్రింది రైతులు అయోమయానికి గురి కావలసి వస్తుంది ఇట్టి విషయాన్నీ అధికారులు తక్షణమే పట్టించు కొని మునుముందు చెర్వు క్రింది రైతుల పొలాలను కాపాడవలసిందిగా కోరుతున్నారు.

# కమాన్ పూర్ మండలంలో మరో ఆరు ఎంపీటీసీ స్థానాలు పెంచాలని వినతి..!



**కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 9:** కమాన్ పూర్ మండలంలో ప్రస్తుతం ఉన్న ఏడు ఎంపీటీసీ స్థానాలకు తోడుగా అదనంగా మరో ఆరు ఎంపీటీసీ స్థానాలను పెంచాలని కోరుతూ ఎంపీడీవో లలితకు గురువారం మండల బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం రిత్యా పెరిగిన జనాభా, ఓటర్ల సంఖ్య నేపథ్యంలో కమాన్ పూర్ మండలంలో ఎంపీటీసీ స్థానాలను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కమాన్ పూర్, సిద్దిపల్లె గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలకు అదనంగా మరో రెండు ఎంపీటీసీ స్థానాలు పెంచాలి. జూలపల్లి గ్రామ పంచాయతీలో గల రెండు ఎంపీటీసీ స్థానాలకు మరో ఎంపీటీసీ స్థానం అదనంగా పెంచాలి. మూడు గ్రామ పంచాయతీలైన గుండారం, పేరపల్లి, గొల్లపల్లిలకు ఒక్కటే ఎంపీటీసీ స్థానం ఉందని, ఇందులో గుండారం గ్రామ పంచాయతీలోని గుండారం, రాజాపూర్ గ్రామాలకు ఎంపీటీసీ స్థానం పరిమితం చేసి పేరపల్లి, గొల్లపల్లి రెండు గ్రామ పంచాయతీలకు కలిపి ప్రత్యేకంగా మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి. అలాగే రొంపకుంటలో ప్రస్తుతం ఉన్న ఒక్క ఎంపీటీసీ స్థానానికి అదనంగా మరో ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలి. పెంచికల్ పేట్, నాగారం రెండు గ్రామ పంచాయతీలకు కలిపి ఉన్న ఒక్కటే ఎంపీటీసీ స్థానం ఉండగా ఇందులో ప్రస్తుతం ఉన్న ఎంపీటీసీ స్థానాన్ని పెంచికల్ పేట్ కు పరిమితం చేసి నాగారం గ్రామ పంచాయతీలోని నాగారం, లింగాల, రేపల్లె వాడ, శాలపల్లెలకు ప్రత్యేకంగా మరో ఎంపీటీసీ స్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, ఏ. ఎం. సీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు తోడేటి రాజీర్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.



అవుతున్నాయి. ఎందుకంటే వీరిద్దరూ ఒకరి నొకరు ఇన్‌స్టాగ్రామ్‌లో అన్ ఫాలో చేసుకోవడంతో పాటు చాహల్ తన ఖాతా నుంచి భార్య ఫొటోలను తొలగించడంతో ఈ ఊహగానాలు మరింత ఎక్కువయ్యాయి. వాస్తవానికి చాహల్ జంట సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటుంది. కానీ ఆ తర్వాత ఈ జంట పెట్టిన పోస్టులు అభిమానులను గందర గోళానికి గురి చేశాయి. దీంతో వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారంటూ వార్తలు గట్టిగా వచ్చాయి. ఈ క్రమంలోనే దీనిపై స్పందించిన చాహల్, తాము విడిపోవడం లేదని స్పష్టత ఇచ్చాడు. కానీ మళ్లీ వీరిద్దరి మధ్య ఏమైందో స్పష్టంగా తెలీదు కానీ, ఈ జంట చేసిన కొన్ని చర్యల వల్ల వీరి విడుపోతున్నారనే ప్రచారం మరోసారి మొదలైంది. ఈ క్రమంలోనే తాజాగా ధనశ్రీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. కొన్ని రోజులుగా మీడియాలో వస్తోన్న వార్తల వల్ల తాను మానసిక వేదనకు గురౌతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. ''గత కొద్ది రోజులుగా నేను, నా ఫ్యామిలీ కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. నిజా నిజాలు తెలుసుకోకుండానే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. నాపై ద్వేషం కలిగేలా సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు. నిజంగా ఈ విషయం నన్ చాలా బాధిస్తోంది. ఈ స్థాయికి రావడానికి నేను ఎన్నో ఏళ్లుగా శ్రమిస్తున్నాను. నేను మౌనంగా ఉన్నానంటే దానర్థం బలహీనంగా ఉన్నట్లు కాదు. సోషల్ మీడియాలో నెగటివిటీ ఉన్నప్పటికీ ఇతరులపై కరుణ చూపాలంటే ధైర్యం ఎంతో అవసరం. నేను వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విలువలతో ముందుకు సాగుతున్నాను. ఎప్పటికైనా నిజమే విజయం సాధిస్తుంది. దాన్ని సమర్థించుకోవాల్సిన అవసరం లేదు" అని ధనశ్రీ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది.






బోర్డర్- గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్నప్పటికీ, టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్? బుమ్రా అద్భుత సూపర్ పెర్ఫామెన్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్?లో మొత్తం 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కూడా బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని కొనియాడాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత బుమ్రా పెర్ఫామెన్స్ గురించి తాను ఆలోచించానని క్లార్క్ తెలిపాడు. అన్ని ఫార్మాట్లలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. "చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్ లాంటి వారు ఉన్నా, వారు టీ20 ఫార్మాట్లో ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాటైనా బుమ్రా అదరగొడతాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది. బుమ్రా జట్టులో ఉంటే సిడ్నీ టెస్టు భారత్ గెలుస్తుందని నేను అనుకున్నాను. టీమ్‌ఇండియాలోని ఇతర బౌలర్ల కంటే బుమ్రా చాలా మెరుగ్గా ఉన్నాడు." అని క్లార్క్ బుమ్రా ప్రశంసలతో ముంచెత్తాడు. బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ సైతం ప్రశంసలు కురిపించాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని ఫించ్ అభిప్రాయపడ్డాడు. 'సిడ్నీ టెస్టు చివరి ఇన్నింగ్స్ లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది? ఆసీస్ గెలిచింది కానీ, పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది" అని ఫించ్ పేర్కొన్నాడు.బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత పేసర్ 5 టెస్టుల్లో 32 వికెట్లు తీశాడు. దీంతో అతడిని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అలాగే రెండు టెస్టులకు టీమ్?కు సారథ్యం వహించిన బుమ్రా ఒక గెలుపును జట్టుకు అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్?తో పాటు కెప్టెన్సీపై కూడా పలువురు ప్రశంసలు కురిపించారు. కాగా, బోర్డర్- గావస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో భారత్ చేజార్చుకుంది.

# ఇంగ్లండ్ సిరీస్?తో జట్టులోకి షమీ రీఎంట్రీ!

## వైద్య బృందం పర్యవేక్షణలో షమీ




టీమ్?ఇండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు జరిగే ఇంగ్లండ్?తో వన్డే సిరీస్?కు టీమ్?ఇండియా పేసర్ మహ్మద్ షమీ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. 2023 నవంబరులో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరంగా షమీ ఇంగ్లండ్?తో సిరీస్?తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని సమాచారం. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదట. షమీ పూర్తిగా గాయం నుంచి కోలుకుంటే ఇంగ్లండ్?తో జరిగే వన్డే సిరీస్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసే జట్టులో అతడికి చోటు దక్కనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్?సీఏ) వైద్య బృందం నిశిత పరిశీలనలో షమీ ఉన్నాడు. షమీతో నిత్యం ఒక ఎన్?సీఏ ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్?కోట్?లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట. ఇంగ్లండ్‌తో జరిగే వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22- ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లాండ్?తో భారత్ 5 టీ20లు ఆడనుంది. ఆ తర్వాత 3 వన్డేలు ఆడనుంది. టీమ్?ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దాదాపు 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్?కు దూరంగా ఉన్నాడు. చివరిగా వన్డే వరల్డ్?కప్ 2023లో ఆడాడు. మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్ నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. నిజానికి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి షమీని ఎంపిక చేయాలని సెలక్టర్లు భావించారు. కానీ, మోకాలిలో వాపు రావడం వల్ల పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా కోలుకోవడం వల్ల త్వరలో జరగబోయే ఇంగ్లండ్? సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి షమీని సెలక్టర్లు పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఒకే ఓవర్ లో 7 ఫోర్లతో రాణించిన నారాయణ్ జగదీశన్

టీమిండియాపై బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు బ్యాడ్ న్యూస్ అందింది. జట్టులోని కీలక ప్లేయర్.. త్వరలోనే ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం కానున్నట్లు తెలిసింది. అతడెవరంటే? ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విజయం సాధించి ప్రస్తుతం ఫుల్ జోష్ మీదుంది ఆస్ట్రేలియా జట్టు. అయితే ఇప్పుడా జట్టుకు ఓ షాక్ తగిలింది! ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది అనుమానంగా మారింది. తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డ్.. లంకతో జరగబోయే రెండు టెస్ట్ మ్యాచుల సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఇందులో కమిన్స్ పేరు లేదు. వ్యక్తిగత కారణాలతో అతడు అందుబాటులో ఉండట్లేదని తెలిపింది. ఎందుకంటే లంకతో సిరీస్ జరిగే సమయానికి కమ్మిన్స్ భార్యకు రెండో డెలివరీ అయ్యే అవకాశం ఉంది. దీంతో పాటే కమ్మిన్స్ కు ప్రస్తుతం చీలిమండ గాయమైంది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా చీఫ్ సెలక్టర్ జార్జ్ బెలీ చెప్పాడు. కమిన్స్ కు త్వరలోనే గాయం తీవ్రత తెలుసుకోవడానికి స్కానింగ్ చేస్తారని చెప్పుకొచ్చాడు. దీంతో, ప్యాట్ కమిన్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉంటాడా లేదా అనేది ప్రస్తుతం అనుమానంగా మారింది. ఎందుకంటే గాయం తీవ్రత ఎక్కువ ఉంటే అతడు ఈ మెగా టోర్నీకి దూరమయ్యే అవకాశం ఉందని ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. "కమిన్స్ కు స్వల్ప స్థాయిలో చీలమండ గాయమైంది. నాకు తెలిసి వచ్చే వారం అతడు స్కానింగ్ కు వెళ్తాడు. రిపోర్ట్ లో అతడి గాయం తీవ్రతపై ఓ స్పష్టత వస్తుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు పాల్గొంటాడా లేదా అనేది ప్రస్తుతం కచ్చితంగా చెప్పలేం. స్కానింగ్ రిపోర్ట్ వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే." అని అన్నాడు. కాగా, ఆస్ట్రేలియా జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో గ్రూప్ బీలో ఉంది. ఈ కేటగిరీలో అఫ్గానిస్థాన్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్ ను ఫిబ్రవరి 22న లాహోర్ లోని గడాఫీ స్టేడియంలో



# బెంగాల్ జట్టు ఆటగాళ్లకు గుడ్ న్యూస్




రీసెంట్ గా జరిగిన ఓ ప్రతిష్టాత్మక ట్రోఫీలో ఆ జట్టు రికార్డ్ స్థాయిలో 33వ సారి విజయాన్ని అందుకుంది. దీంతో ప్రభుత్వం ఆ జట్టులోని 22 మంది ఆటగాళ్లకు భారీ నజరానాతో పాటు పోలీస్ ఉద్యోగాలను ప్రకటించింది. సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ను ముద్దాడిన బెంగాల్ జట్టు ఆటగాళ్లకు ఆ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారికి భారీ నజరాను ప్రకటించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలను అందించనున్నట్లు తెలిపింది. ఈ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ టోర్నీలో బెంగాల్ జట్టు రికార్డు స్థాయిలో 33వసారి ట్రోఫీని గెలుచుకుంది. ఈ సందర్భంగా గెలిచిన జట్టులోని ఆటగాళ్లకు పోలీస్ విభాగంలో ఉద్యోగాలను ఇస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ప్లేయర్స్ ను అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)లుగా నియమించనున్నట్లు తెలిపింది. సంతోష్ ట్రోఫీ విజేతలకు తాజా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ ఈ విషయాన్ని అధికారికంగా తెలిపారు. జట్టులోని మొత్తం 22 మంది ఆటగాళ్లకు ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తైందని చెప్పుకొచ్చారు. ఇంకా జట్టులోని సభ్యులందరికీ రూ.50 లక్షల నజరానా కూడా ప్రకటించారు. కాగా, ఇటీవలే హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా సంతోష్ ట్రోఫీ ఫైనల్ జరిగింది. ఈ తుది పోరులో 1-0 తేడాతో కేరళను ఓడించి బెంగాల్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ రికార్డు స్థాయిలో 33వ సారి ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీలో విజేతగా నిలిచింది. వాస్తవానికి ఈ తుదిపోరులో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్తుందేమో అని అంతా అనుకున్నారు. కానీ ఇంజూరీ సమయంలో రాబి (94వ) బంతిని నెట్‌లోకి కొట్టి బెంగాల్ కు విజయాన్ని ఖాయం చేశాడు. ఆదిత్య హెడర్‌తో బంతిని రాబి సమీపానికి పంపాడు. దీంతో అతడు వెంటనే గోల్ చేసేశాడు.

# సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎవెూషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రద్దా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




# ఎమర్జెన్సీ విషయంలో నేను చేసిన పెద్ద తప్పు అదే





బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' . 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం విషయంలో తాను కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయకుండా ఉండాల్సిందని.. అది తాను చేసిన పెద్ద తప్పు అని వ్యాఖ్యానించారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడం, సినిమా విడుదల ఆలస్యం కావడం వల్ల తాను చాలా బాధపడ్డట్లు తెలిపింది. డైరెక్ట్‌గా ఓటీటీలోకి వెళ్లుంటే మంచి డీల్ దొరికేదని అభిప్రాయపడ్డారు. అప్పుడు సెన్సార్ బాధలు కూడా ఉండేవి కావన్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకోవడం తాను చేసిన మొదటితప్పుగా కంగన చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ మూడు పర్యాయాలు ప్రధానిగా చేశారని.. ఆ సమయంలో ఎన్నో ఘటనలు చేటుచేసుకున్నట్లు గుర్తు చేశారు. గతంలో ఇందిరా గాంధీపై 'కిస్సా కుర్సీ కా' మూవీ వచ్చిందని కంగన తెలిపారు. ఆ చిత్రాన్ని ఎవరూ చూడలేదని.. అందుకు కారణం రిలీజ్ కాకుండానే ఆ చిత్రాన్ని బ్యాన్ చేశారన్నారు. ఆ చిత్రానికి సంబంధించిన ఫైల్స్ కూడా దగ్ధం చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందిరా గాంధీపై ఏ ఒక్కరూ సినిమా తీసే ధైర్యం చేయలేదన్నారు. ఇప్పుడు ఈ సినిమా చూశాకా నేటి తరం వారికి ఇందిరా గాంధీ మూడుసార్లు ప్రధాని ఎలా అయ్యారో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

# శ్రద్ధాకపూర్ న్యూ హెయిల్ స్టైయిల్



తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహో చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

# ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్



మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ ఇమ్మాన్యుయేల్.

# బీటౌన్ హీరో శ్రీలీల డేటింగ్

## ఫొటోలు వైరల్





శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు 'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుంటున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇబ్రహీం సినిమాలో శ్రీలీలను నటిగా ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చల్లో భాగంగానే ఇద్దరూ కలిసినట్లు టాక్ వినిపిస్తోంది. మరోవైపు శ్రీలీల ప్రస్తుతం నితిన్‌తో కలిసి రాబిన్ హుడ్, పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తోంది. వీటితోపాటు 75 ప్రాజెక్ట్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.